ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No 74062
ఉదయం ★ ★
Regd: A-304

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టు ద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధసంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు. 2-85	రు. 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్ పండితారాధ్యుల నాగేశ్వరరావు

110124

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 99 అంగుళాలకు	
కంట్రాక్టు కాలం అం: 18	4-00
(100 అం: 12 నెలలు ,,	3-00
కంపెనీలు, బిండరు, కోర్టు నోటీసులు ,,	6-00
కంపెనీ ఆర్థికవివరాలు ,,	4-00

సంపుటి: 1 సంచిక: 291 :: సికిందరాబాద్, 24-7-1961 సోమవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

బిజెర్టాలో యుద్ధవిరమణ: చర్చలపై విరుద్ధ ప్రకటనలు

మూడు రోజుల పోరాటంలో 700 మందికి పైగా మృతి

సంప్రదింపులకు రావలసినదిగా హామర్షెల్డుకు బోర్గిబా ఆహ్వానం

బిజెర్టా, జులై 23

మూడురోజులపాటు హోరాహోరి పోరాటం జరిగిన అనంతరం భద్రతా మండలి విజ్ఞప్తిని పురస్కరించు కొని ఫ్రెంచి, ట్యునీషియన్ సైనిక దళాలు పోరాటం నిలిపిన 12 గంటల అనంతరం బిజెర్టా నగరం నేడు స్మశాన వాటికలా వుంది. గత మూడురోజులుగా బిజెర్టా నగర వీధులలో నెత్తురు ఏరులు ప్రవహించాయి. 690 మంది ట్యునీషియన్‌లు మరణించారనీ 1100 పైగా క్షతగాత్రు లున్నారనీ ట్యునిస్ రేడియో ప్రకటించింది.

తజన్న కొద్దీ ట్యునీషియన్‌ల మృతదేహాలను దుర్గంధ పూరితమైన ఇరుకు వందులనుంచి వెలికి తీసే కార్యక్రమం నేటి ఉదయం మంచి కొనసాగుతూనే వున్నది.

పోరాటాన్ని నిలిపి వేయమని భద్రతా మండలి విజ్ఞప్తి వేయకముందు ఏఏ స్థావరాలలో పున్నాయో ఆయా స్థావరాలకు ఫ్రెంచి, ట్యునీషియన్ సైనిక దళాలు ఉపసంహరించ బడ్డాయి. కొన్ని ప్రాంతాలలో ఫ్రెంచి ట్యునీషియన్ సైనిక దళాలు ముఖాముఖి గానే వున్నాయి. 2 వేల ట్యునీషియన్ సైనికులు [illegible] వర్షాకాలంలో కందకాలలోనే వున్నారు, కాస్బా లోని ఒక ప్రాంతంలో నేటి ఉదయం 6 గంటలకు ఫ్రెంచి-ట్యునీషియన్ సైనికదళాల మధ్య వంతుల సమరం జరిగింది. యుద్ధ విరమణను "అతిదారుణంగా" హ్నాన్సు ఉల్లంఘించిందని ట్యునిస్ రేడియో నేడు విమర్శించింది. యుద్ధ విరమణను ప్రకటించిన 2 గంటల అనంతరం సైనిక విమానాశ్రయం ఎల్ అవోనియా పైన ఫ్రెంచి సైనిక దళాల వారు మరఫిరంగులతో వళ్ళ వర్షాన్ని కురిపించారని ట్యునిస్ రేడియో ఆరోపించింది. (అయితే, ఈ వార్తలను పారిస్‌లో ఫ్రెంచి అధికారులు ఖండించారు)

యుద్ధ విరమణ అమలును గురించి ట్యునీషియన్ గవర్నర్, గ్యాస్ ఫ్రెంచి సావరం సేనాధిపతుల మధ్య బిజెరాలో చర్చలు ప్రారంభమయ్యాయని నేటి మధ్యాహ్నం ట్యునిస్ రేడియో ప్రకటించింది. కస్బా నగరంలో మృత్యుదేవత విలయతాండవం నేడత్యంత భయానకంగా కనుపించింది. స్మశాన వాటికగోడకు దగ్గర కొద్ది మృతదేహాలను అన్ని నిలబెట్టారు. మృతదేహాలను పేర్చిన లారీలు, వాహిల పద్దకు ప్రవచ్చంద సేవకులు అతికష్టంమీద వెళ్ళగలిగారు. క్రిమి సంహార కార్యక్రమాలను కాస్బా వీధులలో చల్లారు.

మృతుల కుటుంబాల వారు గత మూడు రోజులుగా ఇళ్ళనుంచి బయటకు కదలలేదు. వారు బయటికి వచ్చి ఆహార పదార్థాలను కొన్న అనంతరమే శవాలను పోగుచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగరంలో పలు ప్రాంతాలలో త్రాగే నీరు దుర్లభమైపోయింది. బక్కెట్ల నిండా నీరు తీసుకువచ్చి ఫ్రెంచి సైనికులు పంచిపెట్టారు. 1500మంది మరణించి వుండవచ్చునని ప్రభుత్వ పార్టీలు నియోదస్తూర్ పార్టీలు స్థానికాధికారి ఒకరు అన్నారు.

స్మశానవాటికకు తీసుకు వచ్చిన శవాలలో మూడు వాలు రోజులుగా కుళ్ళిపోయినవి కొన్ని వెన్నాయి నలిగా మారిపోయినవి వున్నాయి ఖండఖండాలయినవి వున్నాయి.

బిజెర్టా వీధులలో నేడు ఫ్రెంచి సైనిక శకటాలు, ట్యునీషియన్ పోలీసులు స్వేచ్ఛగా తిరిగారు.

హామర్షెల్డుకు ఆహ్వానం

చర్చలు జరిపేందుకు ట్యునీషియన్ రమ్మని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్షెల్డును ఆహ్వానిస్తూ ట్యునీషియా అధ్యక్షుడు శ్రీ హబీబ్ బోర్గిబా తంతి వంపారని "ట్యునిస్ అఫ్రికా ప్రెస్సె" వార్తా సంస్థ ప్రకటించింది. శ్రీ హామర్షెల్డుతో నేరుగా సంప్రదింపులు జరపాలని ప్రెసిడెంట్ బోర్గిబా వాంఛిస్తున్నారని ప్రకటించింది.

పారిస్, జులై 23

ట్యునీషియన్ గవర్నర్, బిజెరా సావర సేనాధిపతుల మధ్య జరగనలసిన చర్చలు ప్రారంభం కాలేదని ఇక్కడ అధికారికంగా ప్రకటించారు. చర్చలు జరపవలసిన ప్రదేశం [illegible] అందుకు కారణమట. చర్చలు ప్రారంభమైనట్టు ట్యునిస్ రేడియో ఉదయం ప్రకటించింది.

బిజెర్టాలో జరిగిన పోరాటంలో 25 మంది ఫ్రెంచి సైనికులు మరణించారనీ 100 మందికి పైగా గాయపడ్డారనీ ప్రకటించారు. ఒక ఫ్రెంచి పౌరుడు ప్రమాదవశాత్తు మరణించాడు.

భద్రతామండలి వాయిదా

బిజెరా సమస్యపై మరే యితర తీర్మానం తీర్మానం అమోదించకుండానే నిరవధికంగా మండలి సమావేశం వాయిదా పడింది. అటు అరిబ్ రిపబ్లిక్-లైబీరియాలు సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానాన్ని గానీ ఇటు అమెరికా-గాంగ్రాండులు సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానాన్నిగానీ భద్రతామండలి అమోదించ లేదు తీర్మానానికి గూడా కావలసినన్ని ఓట్లు రాలేదు.

ట్యునీషియా ప్రభుత్వం తన సైన్యాలకు 'కాల్పుల విరమణ' ఆదేశాన్ని గతరాత్రి యిచ్చింది. అటే ప్రెంచి ప్రభుత్వంగూడా భద్రతామండలి హితవుమేరకు గౌరవిస్తూ వెంటనే బిజెర్టాలో కాల్పులు విరమించవలసిందిగా తన సేనలకు ఆదేశం పంపింది. ట్యునీషియా ప్రతినిధులతో శాంతి సంభాషణలు జరిపేటకు గూడా ఫ్రెంచి ప్రభుత్వం సుముఖతను ప్రకటించినది.

ఇదిట్లా ఉండగా న్యూయార్కులో సమావేశమైన భద్రతా మండలి బిజెరా సమస్యపై ఎలాంటి తీర్మానం చేయకుండానే

(మిగతా 3వ పేజీలో)

ట్యునీషియాకు చైనా, నైజీరియాల మద్దతు

పెకింగ్, జులై 23

బిజెర్టా నౌకా స్థావరాన్ని తిరిగి స్వాధీన పరచు పోరాటంలో ట్యునీషియా ప్రజలకు చైనా సర్వ విధాల తోడ్పడగలరని చైనా ఉప ప్రధాని మార్షల్ చెన్‌యీ మాస్కోలోని ట్యునీషియా రాయబారికి నేడిక్కడ హామీ ఇచ్చారు.

నైజీరియా ప్రధాని అబూబకర్ తఫవా బలేవా కూడా ఇటువంటి హామియే యిచ్చినట్టు నేడులండన్‌లో తెలిసినది.

ప్రమాద సంకేతానికి 2 అడుగుల పైనుంచి కృష్ణ ప్రవాహం

విజయవాడ, జులై 23:

గత 24 గంటలలోనూ కృష్ణానది నీటి మట్టం పెరిగింది. నేటి రాత్రి 7 గంటలకు 18 అడుగులుంది. అంటే ప్రమాద సూచికి రెండడుగు లక్కువ.

అధికారుల అంచనాలప్రకారం ఇది మరో 48 అడుగు పెరుగవచ్చునని తెలుస్తున్నది.

హైదరాబాద్- విజయవాడ రహదారిపైన రాకపోకలు జరుగడంలేదు. ఈ రహదారిలో చాలా భాగం నీటిలో మునిగే వుంది. ఎక్స్‌ప్రెస్ బస్సులను గుంటూరు మీదుగా నడుపుతున్నారు. హైదరాబాదు, జగ్గయ్యపేటల మధ్య కొన్ని బస్సులు మాత్రమే నడుస్తున్నాయి.

మత, రాజకీయాలకు అతీతంగా భాషాసమస్యపరిశీలన

పంజాబీ రచయితల సమావేశంలో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, జులై 23

భాషా సమస్యను నిర్మాణాత్మకంగా పరిష్కరించాలంటే మతం, రాజకీయాలకు అతీతంగా దానిని పరిశీలించాలని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడన్నారు.

అఖిల భారత పంజాబీ సమ్మేళనానికి ఈ రోజు సాయంకాలం ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తన్న ప్రధాని భాషను రాజకీయాలతో ముడిపెట్టిన మరుక్షణంలో దాని విలువ తగ్గిపోయి అభివృద్ధి కుంటువడుతుందని హెచ్చరించారు.

భాషకు సముచిత సాధాన్ని ఇవ్వటానికి జరిగే ప్రయత్నాలన్నీ మంచివే కాని ఆ ప్రయత్నాలు దేన్ని విచ్ఛిన్నం చేసేవిగా మాత్రం కారాదని ఆయన అన్నారు.

అన్నిటికంటే జాతి పురోగమించాలన్నదే ప్రధాన సమస్య అందుకు అవరోధంగా పరిణమించిన పనిదైనా అధిభాష పేరిట జరిగిందే కాని, మరో పేరిట జరిగిందే, కాని హానికరమైనది అని అన్నారు ప్రధాని.

ప్రఖ్యాత రంగస్థల, చలనచిత్ర నటుడు శ్రీ పృథ్వీ రాజ్ కపూర్ అధ్యక్షత [illegible] ఈ సమావేశానికి పెక్కు [illegible] పంజాబీ రచయితలు, కవులు [illegible]

విశ్వవిద్యాలయానికి యేటాలక్ష విరాళం

నిజాం నవాబు ఇవ్వాలని సీతారామరెడ్డి సూచన

హైదరాబాద్, జులై 23

ఉస్మానియా విశ్వవిద్యాలయ స్థాపకులైన మాజీ రాజప్రముఖ్ నిజాం నవాబు వద్ద ఒక పదేళ్ళ పాటు యేడాదికి లక్ష రూపాయల చొప్పున విరాళం ఇచ్చినట్టయితే విశ్వవిద్యాలయం ఫీజులు పెంచటం విద్యార్థుల ఆందోళన వగైరా గొడవలన్ని వెంటనే సమసి పోగలవని ఉస్మానియా పట్టభద్రుల సంఘ గౌరవకార్యదర్శి, శాసన మండలి సభ్యులు శ్రీ ఎ. సీతారామరెడ్డి నేడు అన్నారు.

విశ్వవిద్యాలయ సెనెట్ సభ్యులైన శ్రీ రెడ్డి, విశ్వవిద్యాలయానికి నిర్వహణ దృష్ట్యా అధికంగా తగిన స్తోమతలేని మాట వాస్తవమేనని, రాష్ట్ర ప్రభుత్వం రు. 20 లక్షలు ఒక్కసారి విరాళమిచ్చి యింక అదనంగా సహాయంచేయలేకపోవటం తెల్సిందనీ, ఈ కారణాల వల్ల విశ్వవిద్యాలయాధికారులు విరాళాల సేకరణకై పూనుకోవాల్సి వస్తుందనీ అన్నారు. అన్ని విధాలుగా ఆలోచించిన మీదటనే పరీక్షల, ట్యూషన్ ఫీజులను పెంచాలని నిశ్చయం జరిగిందని గూడా వీరు వివరించారు.

ఈ సందర్భంగా పట్టభద్రుల సంఘంవారు ఒక రాపిల్ ద్వారా రు. 5 లక్షలు పోగుచేసి విశ్వవిద్యాలయానికి పాయం చేయాలని నిశ్చయించిందని గూడా వీరు తెలియచ్చింది.

వాడీ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో 9మందికి గాయాలు

హైదరాబాద్, జులై 23

సికిందరాబాద్- వాడి ఎక్స్‌ప్రెస్ రైలు గత రాత్రి పటాలు తప్పిన సందర్భంగా 9 మంది గాయపడారని, రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ సికిందరాబాద్ నేడు తెల్పారు.

శ్రీ వై కనకరాజు తీవ్రంగా గాయపడ్డారనీ, వీరుగాక మరి ఒకరిని లాలాగూడా రైల్వే వైద్యాలయంలో చేర్చామనీ వీరు తెలియజేశారు.

ఈ ఇండిలోని వ్యయాణీకులను సికిందరాబాద్- రాయచూర్ ప్యాసింజర్‌లోనూ బొంబాయి వళ్ళేవారిని సికిందరాబాద్ నుండి 3 ప్రత్యేక స్థాన పెట్టెలో వాడి నుండి బయలేరే వ్యత్యేక రైల్లోనూ పంపివేసినట్టు తెలియవచ్చింది. గాయపడిన మిగిలిన 6 గురినిఆదేరైలులోపంపివేశారట

శంకరపల్లిలో రైళ్ళ ప్రభుత్వ ఇన్‌స్పెక్టరు ఈ ప్రమాదంపై ఈనెల 25న దర్యాప్తు చేస్తారు.

యమునా నదిలో పడవ ప్రమాదం

17 మంది మరణం

న్యూఢిల్లీ జులై, 23

యమునా నదిలో ఒక నాటు పడవ మునిగి ఈరోజు సాయంకాలంకనీసం 17 మంది మరణించారు. ఆరుగురిని నదిలోనుంచి బయటికి తీశారు.

రాష్ట్రపతి ఆరోగ్య పరిస్థితి

న్యూఢిల్లీ జులై 23

నేడు మళ్ళీ కొదిగా రక్త స్రావం జరిగి మరి మరికొంత రక్తాన్ని ఎక్కించ వలసిన అవసరం ఏర్పడటం తప్పితే రాష్ట్రపతి ఆరోగ్యం క్రమంగా బాగుపడుతున్నది.

ఈ రోజు ఉదయం 6 గంటలకు జారీ చేసిన మొదటి వైద్యప్రకటనలో రాష్ట్రపతి రాత్రి సుఖంగా నిద్రపోయారని ప్రకటించారు.

జ్వరంగూడా 98.8 డిగ్రీలకు దిగింది. నాడి, రక్తపోటు పరిస్థితిలో మరి కొంచెం అభివృద్ధి కన్పించింది. నెత్తురు వడటం మళ్ళీ రాలేదు." అని వైద్యులు ఆ ప్రకటనలో రాష్ట్రపతి ఆరోగ్య పరిస్థితిని వివరించారు.

ఆ తర్వాత రాష్ట్రపతి సంతోషంతో పంజాబీలు జరిపిన నృత్యాలు తిలకించారని తెల్పారు. పథ్యం ఆహారనిబంధనలు నెమ్మదిగా సడలించబడుతున్నాయి.

మధ్యాహ్నం 12 గంటలకు వెలువడిన ప్రకటనలో ఇలా ఉన్నది.

"రాష్ట్రపతి సాధారణ ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా ఉంటున్నది. నెమ్మదిగానే కోలుకొంటున్నా కోలుకొంటునే ఉన్నారు.

ఉపోద్గత 'యదానితి'కి వచ్చింది రక్తపోటులో అభివృద్ధి సూచనలు కన్పించాయి ఊపిరితిత్తులు, హృదయస్పందన పరిస్థితుల్లో మార్పు లేదు

రాష్ట్రపతి త్వరగా ఆరోగ్యాన్ని కోలుకొన గలదని ఆశాభావాన్ని ప్రకటిస్తూ అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ, ఇరాక్ షా, అఫ్ఘనిస్తాన్ రాజు తదితరులు సందేశాలు పంపారు.

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా, శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీమతి ఇందిరాగాంధి, దౌత్యాధికారులు నర్సింగ్‌హోం వెళ్ళి నేడు రాష్ట్రపతిని చూచి వచ్చారు.

ఫీజుల సమస్యపై రౌండ్ టేబుల్ చర్చలు

విద్యార్థుల కార్యాచరణ సంఘ తీర్మానం ఉద్యమం కొనసాగించ టానికే నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జులై 23

ఫీజు హెచ్చింపు సమస్యపై విశ్వవిద్యాలయ, ప్రభుత్వ అధికారులతో సమష్టి చర్చలు జరపాలని విద్యార్థులు ఉన్నతాధికార సంఘం నేడు నిర్ణయించినది.

ఫీజులు హెచ్చించ వలసిన అవసరం లేకుండా విశ్వవిద్యాలయం ఆదాయాన్ని వృద్ధిపరచటానికి మార్గాలను సూచించే నిమిత్తం ఒక స్వతంత్ర కమిటీని నియమించాలని సంఘం కోరినది. ఆ కమిటీ తన నివేదికను సమర్పించే వరకు ఫీజుల హెచ్చింపును వాయిదా వేయాలని సంఘం కోరింది.

ఫీజు హెచ్చింపుకు వ్యతిరేకంగా కొనసాగిస్తున్న ఉద్యమాన్ని శాంతియుత పద్ధతిలో ఇక మీదట కూడా కొనసాగించటానికే వారు నిర్ణయించినట్టు నేడు జారీచేసిన ప్రకటన తెలుపుతున్నది.

రౌండ్ టేబుల్ సమావేశం జరపాలన్న నిర్ణయాన్ని తమ "శ్రేయోభిలాషుల సలహాపై" గౌరవిస్తున్నట్టు ప్రకటనలో వారు తెలిపారు.

సమ్మె విరమణకే అధిక సంఖ్యాకుల అనుకూలం

సభ్యులలో అధిక సంఖ్యాకులు సమ్మె విరమణకే అనుకూలంగా ఉన్నట్టు తెలుస్తున్నది రౌండ్‌టేబుల్ సమావేశం జరపాలన్న నిర్ణయం ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి సలహాపై గైకొన్నారు. విద్యార్థులే స్వయంగా రౌండ్‌టేబుల్ సమావేశం జరపాలని ప్రతిపాదనపెట్టినట్టయితే విశ్వవిద్యాలయాధికారులను, ప్రభుత్వాన్ని అందుకు తాము ఒప్పించ గలమని శ్రీ రంగారెడ్డి విద్యార్థులకు చెప్పారు.

సమ్మె విరమిస్తూ నిర్ణయం గైకొనటమా వద్దా అనే విషయంలో ఎటూ తెల్పుకోలేని స్థితిలో విద్యార్థి ఉన్నతాధికార సంఘానికి ఈ సూచన అసరాగా లభ్యమైనది

ఇది ఇలా ఉండగా మరోవంక పిలవని పేరంటంగా శ్రీ రంగారెడ్డి వ్యవహారంలో జోక్యం చేసుకున్నందుకు విద్యార్థి వర్గాలలో తీవ్ర నిరసనను ప్రకటించటంజరుగుతున్నది. శ్రీ రంగారెడ్డిగారు "ఇంతకు పూర్వం అనేక పర్యాయాలు తెలంగాణాలో తమ నాయకత్వాన్ని బలపరచుకోటానికిగాను విద్యార్థులను నమ్మించి ద్రోహంచేశారని" వారు ఆరోపించారు. ఇటువంటి అనవసర జోక్యం వల్ల అయన నాయకత్వానికి ఇటువంటిదెబ్బలా ఉన్నటయితే - దెబ్బ తినటమే కాక, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న అధికార పార్టీ గురించి ప్రజలలో దురభిప్రాయం కలగటానికి దారి తీస్తున్నదని వారు హెచ్చరించారు.

రాజకీయ పక్షాలతో సంబంధం లేదు

విద్యార్థి సంఘ ప్రధాన వివరణకర్త విద్యార్థుల సమ్మె వెనుక రాజకీయ పార్టీల చేయి ఉన్నదన్న ఆరోపణను ఖండించారు: సలహా కోసం కాని, మద్దతుకోసంగాని తాము ఎప్పుడూ ఎవ్వరి వద్దకు వెళ్ళలేదని అన్నారు. పైగా రాజకీయ పార్టీలేవైనా తామంతటతాము ఈ వ్యవహారంలో జోక్యం కలుగజేసుకొన్న పక్షంలో దానివల్ల కలిగే లాభనష్టాలకు వారే బాధ్యులు కాగలరని, తమ స్వార్థం కోసం ఈ ఉద్యమంలో ఏ రాజకీయ పార్టీ కూడా జోక్యం చేసుకోవటాన్ని విద్యార్థులు సహించబోరని అన్నారు.

ఉద్యమానికి డబ్బు కోసం తాము ఏ రాజకీయ పార్టీ వద్దకు వెళ్ళలేదని, నిధి కోసం తాము డబ్బు సేకరించుకొంటున్నామని అయన అన్నారు. తమలో తమకు విభేదాలున్నాయన్న వార్తను వారు ఖండించారు.

న్యూఢిల్లీ, జులై 23

మహారాష్ట్ర - గుజరాత్‌ల మధ్య అవార సదారాల రవాణాపైన ఇరు రాష్ట్రాల ప్రతినిధులు చర్చలు జరిపారు.

దక్షిణాఫ్రికానుంచి భారీయెత్తున మేధావుల వలస

జోహాన్స్‌బర్గ్, జులై 23

దక్షిణాఫ్రికా నుంచి డాక్టర్లు, శాస్త్రజ్ఞులు, విశ్వవిద్యాలయ ఆచార్యులు, అధ్యాపకులు అంచనాకు మించి కల్పించేటంత పెద్ద సంఖ్యలో వలస పోతున్నారు.

గత కొంత కాలంగా ఈ దేశం నుంచి చాలా మంది ఇతర దేశాలకు వలస పోతున్నారు. ఈవిధంగా వలస పోతున్నవారి సంఖ్య పార్క్‌విల్ కాల్పులు, రిపబ్లిక్‌గా దక్షిణాఫ్రికా అవతరణ అనంతరం వివరీతంగా పెరిగినది.

దేశంలో బాగా ప్రసిద్ధిగాంచిన అధ్యాపకులు, శాస్త్రజ్ఞులేకాక చాలా మంది విద్యార్థులు కూడా వెళ్లిపోతున్నారు. దేశరాజకీయ పరిస్థితి అగమ్యగోచరంగా ఉండటం జీతాలు తక్కువ ఉండటం విశ్వవిద్యాలయాలపై ప్రభుత్వ ఒత్తిడి మితిమీరటం మొదలగునవి కారణాలట

జమ్ము, జులై 23

జమ్ము పటణంలో, ఈ రోజు పెద్ద వాన కురిసినది.

స్కూటర్లు, మోటారు కార్ల యజమానులకు!
మీ పాతటైర్లు కొత్తవాటిగా కనిపించి, సౌఖ్యాన్నివ్వడానికి
ఏనుగు మార్కు రీట్రేడర్లచే
రీట్రేడింగ్ చేయించుకొనండి
700 × 15 మరియు
600 × 16 సైజులకు
జీపు నమూనా
::

::
ఇతర కార్ల సైజులకు
ఫైర్‌స్టోన్ డీలక్స్
నమూనా
::
డెక్కన్ టైర్ రీట్రేడింగ్ కంపెనీ
పోస్టుబాక్స్ నెం. 123, రాణిగంజ్, సికిందరాబాద్
ఫోన్ నెంబరు: 72677, 72733, ఫ్యాక్టరీ: 74196

మేలిరకం విత్తనాల ఉత్పత్తి, పంపిణీ కార్యక్రమాల సమీక్ష

:(o):

గ్రామాభివృద్ధి, చిన్ననీటి వనరుల సమస్యలు

న్యూఢిల్లీ, జులై 24

చిన్నతరహా నీటి వనరులు, మేలురకం విత్తనాల ఉత్పత్తి పంపిణీ కార్యక్రమం, గ్రామ సహాయక కార్యక్రమాల తాలూకు సమస్యలను పరిశీలించి రూపొందించబడిన మూడు నివేదికలను ప్రణాళికా రచనా సంఘం తాలూకు కార్యక్రమ సమీక్ష సంఘం నేడు విడుదల చేసింది.

చిన్ననీటి వనరులు

చిన్నతరహా నీటివనరుల స్వభావ స్వరూపాలు, వినియోగం, అభివృద్ధి సౌకర్యాలను పరిశీలించడం, ప్రస్తుత సౌకర్యాల వినియోగంలో ఎదురౌతున్న యిబ్బందుల పరిశీలన, సౌకర్యాల విస్తరణ, సంరక్షణ, జల వినియోగంపై వాటి ప్రభావం, 1955-56 నుంచీ పంట వత్తడుల పరిశీలన ఈ సమీక్ష యొక్క ప్రధానాంశాలు. రాష్ట్రాలలోని గొట్టపు బావులకు సంబంధించిన సమస్యలు వేరుగానూ చెరువులు బావుల విషయం వేరుగానూ పరిశీలించడం జరిగింది.

ఈ సమీక్షవల లోగడ పూర్తిగా గుర్తించని లేక ప్రాముఖ్యం యివ్వనటువంటి అనేక అంశాలు బహిర్గతమైనాయి. చిన్నతరహా నీటి వనరులను అసంపూర్తిగా వినియోగించుకోవడం జరుగుతున్నదన్న కొత్త విషయం ఒకటి బయటపడింది. ప్రజలలో దీనికి భిన్నమైన అభిప్రాయమున్నది. ప్రయివేటు గొట్టపు బావులు, పంపుసెట్టు వల వ్యవసాయ క్షేత్రాలపై విశేష పెట్టుబడి, సామర్థ్యం మిగులు సంభవిస్తున్నాయని ఈ నివేదిక హెచ్చరించింది.

ప్రతిరాష్ట్రం చిన్నతరహా నీటి వనరుల పథకాల నిర్వహణావసరాలను క్రమపద్ధతిలో పరిశీలించి, ప్రాధాన్యక్రమం ప్రకారం ఒక కార్యక్రమాన్ని రూపొందించాలని ప్రణాళికా రచనా సంఘం తెలిపి, ద్వితీయ పంచవర్ష ప్రణాళికల సందర్భంలో విధార్యుచేసింది. అట్టి పరిశీలన కొన్ని రాష్ట్రాలలో ప్రారంభం కావల్సివుండగా కొన్ని రాష్ట్రాల్లో పూర్తయింది.

సమాజ వికాస బ్లాకుల బడ్జెటులలో వ్యవసాయం, చిన్నతరహా నీటి వనరులు, భూమి అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన మొత్తంలో మూడింట రెండు వంతులు చిన్న, జనరల్ ప్రత్యేకించాలని 1961 లో, నిర్ణయించబడింది.

అస్సాం, కేరళ, రాష్ట్రాలలో ద్వితీయ ప్రణాళికా కాలంలో ఈ పథకాలను కేటాయించిన మొత్తం నిర్ణీత మొత్తంకంటె తక్కువగావుంది. పశ్చిమ బెంగాలులో కేటాయించిన స్వల్పమొత్తంకూడా పూర్తిగా వినియోగించుకోవడం జరగలేదు.

నిర్వహించబడిన సమూనా పరిశీలనలో చిన్న తరహా నీటివనరుల మొత్తం సంఖ్యకూ, వినియోగంలో వున్న చిన్నతరహా నీటి వనరుల నిష్పత్తికన్నా బావుల విషయంలో కనిష్ఠ సాయి (33 శాతం), గొట్టపు బావులు, పంపుసెట్ట విషయంలో గరిష్ఠ సాయి (వరుసగా 92 శాతం, 60 శాతం) వున్నది. 1955-1956, 1959 61 సంవత్సరాల మధ్య సమూనా సర్వే జరిపిన ప్రాంతాలలో చెరువుల సంఖ్య 2.4 శాతం, పక్కా బావుల సంఖ్య 28 శాతం, గొట్టపు బావులసంఖ్య 29 శాతం, పంపుసెట్ట సంఖ్య 3 1/3 రెట్లు పెరిగాయి. ఆ ప్రాంతాలలోని నికర పు సాగు భూమిలో 29 శాతం చిన్నతరహా నీటి వనరులవల్ల, 40 శాతం గ్రామాలలోని అన్నిరకాల నీటి వనరులవల్ల పాగయినాయి. 1959-60 కరీఫ్ పంటకాలంలో నూటికి 54 వంతుల నీటి వనరులు వినియోగించుకోలేదు, రాబీ పంటకాలంలో యిది 31 శాతంగా వున్నది. చిన్న తరహా నీటివనరుల వల లభ్యమైన సేద్యపునీటితో చెప్పకోదగినంత మొత్తం పూర్తిగా వినియోగించుకోకుండా కొంత నిరర్థకమైనదని తేలింది.

చెరువుల నీరు వినియోగం కాకపోవడానికి కారణం వాటి పరిస్థితి ముఖ్యంగా పరిశీలన జరిపిన వాటిలో 54 చెరువుల నైసర్గిక పరిస్థితి సరిగా లేకపోవడమే. వర్షపాతం తగినంత వున్నచోట చెరువులు వుండడం, వాటి ఉనికి ప్రయోజనకరంగా లేకపోవడం మరికొన్ని కారణాలు. నీరు అవసరం లేనిచోట చెరువులు వుండడం వలఅవినిరుపయోగమైనాయి. అరికట్టి వినియోగం కాకుండా నీరు మిగిలిపోవడం, పెట్టుబడులు వృధా కావడం జరిగాయి.

ఒక ప్రక్క కొన్ని నీటి వనరులు వినియోగం కాకుండా వృధాగా వుండిపోవడం. రెండవప్రక్క నూటికి 80 మంది పంటకు నీరు లేదని ఫిర్యాదులు చేశారు. అనేకచోట చెరువుల సంరక్షణ సరిగా లేకపోవడమే నీటి కొరతకు కారణం. సాగునీటి కొరత వల్ల వరి, గోధుమ పంటలు దెబ్బతినడమేగాక కొత్త పంటలు వేయడానికి అవకాశం లేకపోయింది.

పెద్దతరహా నీటి వనరులు, చిన్నతరహా నీటి వనరులు పరస్పరం ఆధారపడి వున్నాయి. మేజరు ఇరిగేషను ప్రాజెక్టుల క్రిందగల ప్రాంతాలలో చిన్నతరహా నీటి వనరుల విస్తరణ కార్యక్రమాన్ని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు విలీనపరిచేయడంవల్ల, ఆ ప్రాంతపు రైతులకు సాగు నీరు అత్యవసరమైనా, ఆ నీటి వనరులు నిర్లక్ష్యం చేయడం జరిగింది.

కొన్ని ప్రాంతాలలో కొత్తగా ఏర్పాటు చేసిన చిన్నతరహా నీటి వనరుల విషయంలో వాటి కయిన ఖర్చులో కొంతశాతం ప్రజలు భరించాలని పట్టుబడడం అభివృద్ధికి అడ్డుతగిలింది. చిన్నతరహా నీటి వనరుల పథకాలలోని లోపం ఏమిటంటే బాకు నిధులతో నిర్వహించే కార్యక్రమాలకు ప్రజలు విరాళాలివ్వాలని పట్టుబట్టడం, అధికారోత్పత్తి కార్యక్రమం క్రిందగల పథకాలకు ప్రజల విరాళం కోరకపోవడం.

చిన్నతరహా నీటివనరుల నిర్వహణ, అభివృద్ధి, సంరక్షణల విషయంలో పాలక వ్యవహారాల సమన్వయ సాధనకు ప్రస్తుతం వున్న ఏర్పాట్లను, ముఖ్యంగా పథకం తయారీలోని సాంకేతిక వివరాలు, పరిశీలన, పిబ్బందిపై కంట్రోలు, అజ్మాయిషీ, నిధుల పంపిణీ విషయంలో వివిధ పంచల అధికారాలనుగురించి రాష్ట్రప్రభుత్వాలు తడవతడవకూ సమీక్షించాలి.

ఈ కార్యక్రమాలవల్ల ప్రయోజనాలు పొందేవారి పాత్ర, స్థానిక సంస్థలద్వారా దాని అమలు గురించిన నిబంధనలు అన్ని రాష్ట్రాలలోనూ చట్టరీత్యా నిర్ణయించబడలేదు. అటి నిబంధనలు అన్ని రాష్ట్రాలలోనూ చట్టరీత్యా నిర్ణయించబడితే [illegible] రాష్ట్రాలలో కూడా పూర్తిగా అమలు జరగలేదు. చిన్నతరహా నీటివనరుల పథకాల అమలు, సంరక్షణల విషయంలో పంచాయితీలు యింతవరకూ హెచ్చుపాత్రను సాధించలేకపోయాయి.

పథకాల మంజూరు ఋణాల మంజూరు త్వరగా జరగడానికి అవకాశం వున్నది, రైతులకు వ్యవసాయయంత్రాలు, తదితర పరికరాలు యిచ్చి చిన్నతరహా నీటి వనరులను వారు ఎక్కువగా వినియోగించుకునేట్లు చేయడానికి కూడా అవకాశం వున్నది. గొట్టపు బావులు, పంపుసెట్టు తాలూకు పిడిభాగాల సరఫరా, మరమ్మతులు పరిష్కరించవలసిన మరొక సమస్య.

రాష్ట్రాలలో అనేక చోట్ల గొట్టపు బావులు నష్టంతో నిర్వహించబడుతున్నాయి ఒక్కొక్క గొట్టపు బావి ఏడాదికి పనిచేస్తున్న గంటలు అధికంగా లాభసాటిగా లేవు. వాటిక్రింద సాగుకావల్సిన భూమి పరిమితి చాలా హెచ్చు మొత్తం నిర్ణయించబడింది. నీటి సరాఫరాకు రైతులు చెల్లించే రేట్లు ఎక్కువగా వుంటున్నాయని రైతులంటున్నారు. పంట కాలువల అజ్మాయిషి, సంరక్షణల విషయమై అనేక ఫిర్యాదులు వచ్చాయి. రైతులు గొట్టపు బావుల నిర్వహణాధికారుల మధ్య సత్సంబంధాలు ఏర్పడాలి. ఇరువర్గాలు యితోధిక సహకారం ప్రదర్శించాలి.

మేలురకం విత్తనాల ఉత్పత్తి, పంపిణీ

మేలురకం విత్తనాల ఉత్పత్తి పంపిణీ, విస్తరణల విషయంలో సాధించిన ప్రగతిని సమీక్షించడమే ఈ పరిశీలన యొక్క లక్ష్యం. పద్నాలుగు రాష్ట్రాలలోని 32 జిల్లాలకు చెందిన 61 బాకుల తాలూకు 188 గ్రామాలనుంది సమాచారం సేకరించబడింది. తృతీయ ప్రణాళికా కాలంలో మేలురకం విత్తనాలకు గిరాకి ఎక్కువగా వుంటుంది కొన్నిప్రాంతాలలో కొత్తగా ప్రవేశపెట్టిన మేలురకం విత్తనాలు పాత వాటి స్థానంలో అవసరమౌతాయి. వివిధ పరిశోధనా కేంద్రాలలోనూ జరిగే ప్రయోగాలూ, పరీక్షల సిద్ధాంతరీత్యా ఉత్తమమైనవే అయినా, ఆ మేలురకం విత్తనాల సాగుబడి భూముల పరిస్థితుల దృష్ట్యా రైతులకు ఎంతవరకూ ప్రయోజనకరంగా వుంటాయో చెప్పజాలము.

దేశీయ విత్తనాలకు బదులు మేలురకం విత్తనాలను వుపయోగించడం వల్ల వంట పెరుగుదల శాతం ఎంత వుంటుందో దానిని బట్టి ఉత్పత్తి పెంపొందినది లేనిదితెలుసుకోవాలి ఇప్పుడు అనేక రాష్ట్రాలు యీ కొలతబద్దను సవివరమైన ప్రయోగాలతో కూడి వుండక ఎట్టి మార్పులూ లేకుండా వుపయోగించడం జరుగుతున్నది.

మేలురకం విత్తనాల ఉత్పత్తి కంటె పంపిణీకి ఎక్కువ ప్రాధాన్యం యివ్వబడుతున్నది అనేక బ్లాకులతో విత్తనాల పంపిణీకి లక్ష్యాలు నిర్ణయించబడగా విత్తనాల ఉత్పత్తి లక్ష్యాలు కొద్దిబాకులలోనే నిర్ణయించబడ్డాయి. పంట రాలుబడి ఎక్కువయిచ్చి వరి గోధుమ విత్తనాలనిష్పత్తి ద్వితీయ ప్రణాళికాకాలంలో తగ్గింది స్వల్పకాలిక పంటల విత్తనాలనిష్పత్తితో మార్పులేదు. విత్తనాల నాణ్యం విషయంలో కూడా ఎటి మార్పు లేదు తెగుళ్ళు వాడుల నివారణ కృషికి మొదట్లోకంటె దివరిలో హెచ్చు ప్రాముఖ్యం యివ్వబడింది.

ప్రభుత్వ విత్తనాల కేంద్రాలలో నూటికి 15 వంతుల కేంద్రాలలో రైతులు కోరిన పలురకాల విత్తనాలను ఉత్పత్తి చేస్తున్నారు. నూటికి 9 వంతుల కేంద్రాలలో రైతులు కోరిన పలురకాల విత్తనాలను ఉత్పత్తిచేయలేదు.

ప్రభుత్వ విత్తనాల కేంద్రాల నిర్వాహక సిబ్బంది, బ్లాకు విస్తరణ ఏజెన్సీల మధ్య సమన్వయం సరిగా లేదు గోధుమ పంట ప్రాంతంలో నూటికి 34 వంతుల భూమి, వరి పంట భూమిలో నూటికి 30 వంతుల భూమిలోనూ రైతులు కోరని విత్తనాలు వేయడం జరగడమే అందుకు నిదర్శనం. నూటికి 5 వంతుల కేంద్రాలలో మాత్రం నాణ్యమైన విత్తనాలకోసం శ్రద్ధ తీసుకోబడింది.

భిన్న విస్తీర్ణాలుగల వ్యవసాయ క్షేత్రాలలో నూటికి 90 వంతుల క్షేత్రాలలో నష్టం వస్తోంది. 21 ఎకరాలలోపు క్షేత్రాలకు నష్టం అత్యధికం. 51 ఎకరాలు క్షేత్రాలు మాత్రం సత్ఫలితాలను సాధించగలిగాయి.

ప్రభుత్వ విత్తనాల కేంద్రాలు సాధించిన ఫలితాలు మొత్తంమీద సంతృప్తికరంగా లేవు. సమాదు చేసుకున్న రైతుల క్షేత్రాలలోని వరి, గోధుమల రాలుబడికంటె తుక్షేత్రాల రాలుబడి తక్కువ. ఈ లోపాలను చక్కదిద్దటానికి అవకాశమున్నది.

సమాదు చేయించుకొన్న రైతుల ఉత్పత్తిచేసిన మేలురకం విత్తనాలలో హెచ్చు మొత్తం నారుమళ్ళకు వినియోగించడం లేదు. 1959-60లో విత్తనాల మొత్తం [illegible] వినియోగించిన మేలురకం విత్తనాల నిష్పత్తి వరి విషయంలో 48 శాతం, గోధుమ విషయంలో 54 శాతం.

సమూనా సర్వే జరుపబడిన రైతులలో నూటికి 61 మంది, వ్యవసాయ విజ్ఞానంగల రైతులలో నూటికి 41 మంది మేలురకం విత్తనాలను ఎప్పుడూ వుపయోగించనేలేదు. వరి విషయంలో యిది 48 శాతం, 67 శాతంగానూ వున్నాయి.

ఇరుగుపొరుగువారు, గ్రామసాయి కార్యకర్తలు, బ్లాకు సిబ్బంది, మేలురకం విత్తనాల వినియోగం గురించి రైతులలో ప్రోత్సాహం కలిగించారు.

విత్తనాల ఉత్పత్తి విషయంలో పథకాలను రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానం అనేక విధాలుగా పటిష్టం చేయవలసి వున్నది. ప్రతి సంవత్సరం అవసరమైన మొత్తం మేరకు ప్రణాళికలు తయారు చేయాలి. వరి గోధుమ విత్తనాలేగాక యితర ఆహార ధాన్యాల విత్తనాలుకూడా ఉత్పత్తి చేయడాలికి అవసరాశికలలో అవకాశం కల్పించాలి. ఒక్కొక్క రాష్ట్రంలో విత్తనాల ఉత్పత్తికృషి యావత్తూకి ఒక అధికారి ఉండాలి. ప్రభుత్వ విత్తనాల కేంద్రాల నిర్వహణలో అనేకలోపాలు వున్నాయి. వాటిని తొలగించి పరిస్థితిని మెరుగు పర్చాలి.

గ్రామ సహాయక కార్యక్రమం

గ్రామనాయకుల (గ్రామ సహాయకుల) శిక్షణ, అనంతర కార్యక్రమాలు ఈనివేదికలో సమీక్షించబడ్డాయి. పదిరాష్ట్రాలలోని 11 జిల్లాలకు చెందిన 22 బాకులలో యిందుకు సంబంధించిన సమాచారం సేకరించబడింది, 1957 చివరలో యీ కార్యక్రమం గటిగా అమలులోకి వచ్చినా వివిధ రాష్ట్రాలలోనూ సరిగా అమలు జరుగలేదు.

బాకులోని గ్రామ సహాయకుల మండలిలో శిక్షణ శిబిరాలు నిర్వహించి మూడేసి రోజుల శిక్షణ యివ్వాలని నిర్ణయించారు. కొత్త వ్యవసాయ విధానాలను యితరులకు తెలియపరచగల రైతులకు ఈ శిక్షణ యివ్వాలని నిర్ణయించారు. అయితే వివిధ రాష్ట్రాలు యీ విషయాన్ని వేర్వేరుగా వ్యాఖ్యానించి మొత్తం కార్యక్రమం చిందరవందర అయింది.

ఈ కార్యక్రమ నిర్వహణకు ప్రతి రాష్ట్రంలోనూ ఒక ఉద్యోగి నియమించబడ్డారు. వారిలో అనేక మంది ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణలో అనుభవం లేదు. అతి తక్కువ గడువులో అనేక శిక్షణశిబిరాలను ఏర్పాటు చేయడం వల్ల జిల్లా అధికారులు తగు సహాయము యివ్వడానికి [illegible] రాష్ట్రం అమలులోవున్న రాష్ట్రాలలో ఈ కొత్త వ్యవస్థ దృష్ట్యా ఈ కార్యక్రమ నిర్వహణకు తాము సహాయపడజాలమని ఆ అధికారులు భావించారు.

పంజాబు, ఉత్తరప్రదేశ్, బీహారు రాజస్థాన్ రాష్ట్రాలలో గ్రామసహాయక శిక్షణ కార్యక్రమం రాబీ, ఖరీఫ్ పంట అభివృద్ధి కార్యక్రమాలతో జతపరచ బడింది. పెద మధ్య రకం, భూకామందులు యీ శిక్షణ తరగతులకు ఎక్కువ హాజరైనారు. ఈ తరగతులకు హాజరైన వారిలో హరిజనులు, భూములులేని కూలిసంఖ్య వామమాత్రం.

పంజాబు, కన్యదృశ్య విద్యా పరికరాలు హెచ్చుగా వుపయోగించబడాయి. పరిశోధనా విషయాలలో నిష్ణాయులు, సానిక సమస్యలను అవగాహన చేసుకున్నవారు ఎక్కువ ఉపయోగపడ్డారు.

నిర్ణీత వ్యవసాయ విధానాలు గ్రామ సహాయకులలో బదింట రెండు వంతుల మందికి బోధించబడ్డాయి. వారిలో చాలమంది వాటిని అతర్వాత అమలు జరిపారు. సగం మంది గ్రామసహాయకులకు మాత్రం కరపత్రాలు లభించాయి. సంఘాలను వ్యవస్థీకరించి వినియోగించుకున్న గ్రామసహాయకుల సంఖ్య చాల తక్కువ.

శిక్షణ ఫలితంగా నూటికి 90 మంది గ్రామ సహాయకులు ఒకటి లేక అంతకుమించిన వ్యవసాయ విధానాలను అమలుపరిచారు. గ్రామ సహాయకులతో నూటికి 71 మంది, రైతులకు వ్యవసాయ విషయాలు తెలియచెప్పామన్నారు.

గ్రామసహాయక శిక్షణ కార్యక్రమం గ్రామ వ్యాయకత్వ శిక్షణ కార్యక్రమంగా కంటె వ్యవసాయ విస్తరణ కార్యక్రమంగా విజయవంతమైనది. అంతే విస్తరణ ప్రయోజనాలు రైతులలో అతి తక్కువమందికి పరిమితమైనాయి.

పంచాయితీరాజ్యం దేశంలోని మరికొన్ని ప్రాంతాలలో అమలుజరిగినకొద్దీ, పంచాయితీలు, సహకార సంఘాలలోని ఉద్యోగుల శిక్షణ కార్యక్రమం కూడా విస్తరింపచేయబడుతుంది ఈ కొత్తచర్య గ్రామ సహాయక శిక్షణశిబిరాలతో దానికి గల సంబంధాల విషయంలో కొత్త ప్రశ్నలను పుత్పన్నంచేసింది. ఒకే ప్రాంతంలో అనేక శిక్షణశిబిరాల వల్ల ప్రజలకు అయోమయావస్థ ఏర్పడినట్లే, అనేకసంస్థలు ఒకే ప్రాంతంలో వుండడంవల్ల అట్టి పరిణామాలకే దారితీస్తుంది.

సింగపూర్ ప్రభుత్వ విధానం

సింగపూర్, జులై 23

సింగపూర్ పీపుల్స్ యాక్షన్ పార్టీ తన 'కమ్యూనిస్టేతర, సామ్యవాద స్వాతంత్ర్య ప్రజా స్వామిక సిద్ధాంతాన్ని' విడనాడదని ప్రధాని లీకు అన్ యీవువరుద్ఘాటించారు.

సింగపూర్ రాజకీయ ఉద్ధరణకు మలయా ప్రధాని తుంకు అబుల్ రహమాన్ మాటిచ్చినట్లు మలయా ఫెడరేషన్‌లో విలీనానికి వారు అనుకూలించారు.

సింగపూర్‌ను స్వతంత్ర రాజ్యంగా ఉంచాలనుకోవడం కమ్యూనిస్టులకు దీనిని చేజేతులా అర్పించుకోవటమే అవుతుందని వారు హెచ్చరించారు. "అయినా చేతులు దాటిపోయే పరిస్థితి ఇక్కడ నెలకొనేట్లయితే, పొరుగు రాజ్యం మలయా మిన్నకుంటుందా అని వారు ప్రశ్నించారు.

ఏమైనప్పటికి సింగపూర్‌ను మరొక ఇజ్రాయిల్‌గా మారనీయనని శ్రీ లీ ఉద్ఘాటించారు.

తృతీయ ప్రణాళికలో సహకార పరపతి

:(o):

మహారాష్ట్రకు అగ్రతాంబూలం

కేంద్రమంత్రి శ్రీ బి. యస్. మూర్తి వెల్లడి

నాగపూర్, జులై 23

తృతీయ ప్రణాళికా కాలంలో సహకార సంఘాల ద్వారా భారతదేశంలో రైతులకు లభించే రు. 150 కోట్ల రుణంలో మహారాష్ట్రకే అగ్రతాంబూలం లభిస్తున్నది.

ఆ రాష్ట్రానికి తృతీయ ప్రణాళికాకాలంలో రు. 90 కోట్లు లభించనున్నదని కేంద్ర సహకారశాఖ ఉపమంత్రి శ్రీ బి యస్. మూర్తి నిన్న యిక్కడ వెల్లడించారు.

ద్వితీయ ప్రణాళికాకాలంలోకూడా మహారాష్ట్రకు రు. 45 కోట్లు లభించిందన్నారు ఒక్క జలగామ్ జిల్లాలోనే రు. 9 కోట్లు యిచ్చినట్లు వారు తెల్పారు.

మహారాష్ట్రలో ప్రస్తుతం 16 సహకార చక్కెర ఫ్యాక్టరీలున్నాయనీ, మరో 10 చక్కెర ఫ్యాక్టరీలు సహకార రంగంలో ఏర్పడనున్నాయనీ వారన్నారు. తృతీయ ప్రణాళిక అంత్యానికి యీ సహకార చక్కెర ఫ్యాక్టరీల మొత్తం మూలధనం రు. 35 కోట్లు ఉండగలదన్నారు. ఇదిగాక 12 బియ్యం మరలు, 19 ప్రతిమిలులు సహకార రంగంలో పనిచేస్తున్నాయన్నారు. ఇదిగాక మరోమూడు బియ్యంమరలు ఏడు ప్రత్తిమరలు నెలకొన నున్నాయని వారు వెల్లడించారు.

రష్యాకు భారతదేశపు పాదరక్షలు

న్యూఢిల్లీ, జులై 23

భారతదేశపు మేక చర్మాలను విరివిగా ఖరీదు చెయ్యడానికి రష్యా మొగ్గు చుపుతున్నటుతెలుస్తున్నది.

ప్రపంచములో పాదరక్షల తయారీకి రష్యా ద్వితీయ స్థానం ఆక్రమించింది, అయినా భారతీయ పాదరక్షలు వాలుగున్నర లక్షల జతల వరకూ అదిదిగుమతి చేసుకుంటున్నది. యీ సమూనాల మీద రవ్వన్‌లు మాపే మొగ్గు దిగుమతికి ప్రధాన కారణమట.

రక్తదాతలకు బహుమతి బొండ్లు

బొంబాయి, జులై 23

ఐదుసార్లుకు మించి రక్తదానం చేసిన దాతలకు తాత్కాలిక ధర్మనిధి వారావ [illegible] రు. 3000లు విలువ గల [illegible] ముఖ్యమంత్రి శ్రీ [illegible] చేతుల మీదుగా [illegible] అమవ్రతిలో జరిగిన యీ [illegible] మతి ప్రధానోత్సవంలో 98గురు రక్తదాతలకు బహుమతి అందింది.

ప్రభుత్వ ఉద్యోగిపై హత్యాప్రయత్నం

కుమారుని హత్య

భోపాలు, జులై 23

మధ్య ప్రదేశ్ ప్రభుత్వ అరికాలలో ఉద్యోగిగా వుంటున్న ఆర్. యస్. మిశ్రాను, అతని 12 సంవత్సరాల కుమారుని, నిన్న ఉదయం దుండగులు ఇంట్లో జొరబడి, కత్తి పోట్లకు గురిచేశారు. కుమారుడు గత రాత్రికి మరణించాడు. మిశ్రా పరిస్థితి కూడా ప్రమాదకరంగా ఉన్నది.

దుండగులు తెలతెలవారుతూండగా, మిశ్రా యింట్లో జొరబడి, అతని భావమరదిని బయటకు తరుమగొటి, మరీ యీ హత్యా ప్రయత్నం చేశారని పోలీసుల కథనం ఇంట్లో డబ్బు దాస్కుం యొక్కడి దక్కడే చెక్కు చెదరకుండా ఉంది.

రక్తదాతల సంఘం

హైదరాబాద్, జులై 23

నిన్నరాత్రి రిట్జ్ హొటల్‌లో జరిగిన లయన్స్‌క్లబ్ సభ్యుల సమావేశంలో రక్తదాతల సంఘం ఒకటి ఏర్పాటైనది.

లయన్స్ కమిటి ఆరోగ్య, సంక్షేమ కమిటి అధ్యక్షుడు డాక్టర్ రమేష్ గాంధి ఈ సంఘం లక్ష్యాలను వివరించారు.

నగరంలోని వివిధ ఆస్పత్రులలో ఉన్న బ్యాంకులకు రక్తం దానం చేయటం ద్వారా ఈ సంఘం సమాజానికి సేవచేస్తుందని ఆయన అన్నారు.

రక్తనిధి డైరెక్టర్ డాక్టర్ మూర్తి కూడా మాట్లాడారు. రక్తదాతలు తమ పేరను చిరునామాలను ముల్లా సిబజార్‌లో సెంట్రల్ బ్యాంకుకు ఎదురుగా డాక్టర్ రమేష్ గాంధి (టెలిఫోన్ నెం. 5552)కు అందజేయాలని కోరుతున్నారు.

కర్నూలు, జులై 23

కర్నూలు జుడిషియల్ పెకండు కామ మేజస్ట్రేటుగారగు శ్రీ పి. యస్. శ్రీ నివాసన్ కర్నూలుకుచెందిన ముగ్గురు ముస్లింలు జొహారావరం గ్రామంనుండి కర్నూలుకు బట్టి సారాయి తెచ్చుచున్నందులకు మద్య నిషేధం చటం 4 (1) క్రింద దోషులుగా భావించి వారిని ఒక్కొక్కరికి మూడువేలు కఠినశిక్ష విధించారు వీరిదగ్గర 38 గ్యాలన్ల సారాయి దొరికింది.

పగానాలో మిన్నంటే ధరలు

:(o):

పత్రికల బ్లాక్‌మార్కెట్

పూనా, జులై 23

ఇటీవల సంభవించిన వరదల కారణంగా నిత్య జీవితావసర వస్తువుల ధరలు, ఇక్కడ మిన్నంటుతున్నాయి.

ప్రభుత్వం ఆహార ధాన్యాలు సరఫరా చేస్తున్నా కొంత మంది స్వార్థపరులు, అక్రమ వ్యాపారులూ రెటింపు ధరలకు ఆహార ధాన్యాలను అమ్ముతున్నారు.

పెట్రోలు ధర లీటరు రు. 7 వరకూ పెరిగింది. బర్మాషెల్, కాల్‌టెక్స్, స్టాన్‌వాక్ కంపెనీల ఎడతెగకుండా కిరసనాయిలు సరఫరా చేయడంవల్ల దాని ధర మాత్రం మామూలుగానే ఉన్నది.

వంటచెరకు 50 శాతం, వంట సరకులు 75 శాతం, వక్క గుడ్లు నూటికినూరు, వంతున, ఒక్కొక్క స్కర్వు 50 రూపాయాలూ, ఒక గజం లాంగ్-క్లాత్ బట్ట రు. 4.50 నయాపైసలకూ పెరిగాయి.

సానిక వార్తా పత్రికల ప్రచురణ నిలచిపోయినందున బొంబాయి దిన పత్రికలను అసలుధరకు 4 6 రెట్లు అధికంగా అమ్ముతున్నారు.

గ్రామోద్యోగుల వారసత్వం

(15 పేజీ తరువాయి)

ద్యోగులు రెవెన్యూ పరధికి వెలుపల ఉద్యోగ విధులను నిర్వహించినప్పుడు వారికి తగిన రెమ్యునరేషన్ చెలింపబడవలసి యున్నందున రెవెన్యూ పరధికి వెలుపలవుండే ప్రభుత్వ విధులను, రెవెన్యూపరధికి లోపలవుండే విధులను అనంధిగ్ధముగా నిర్వహించవలసిందిగా ప్రభుత్వమువారిని కోరారు.

లోగడ అనంతరామన్ కమిటివలె ప్రస్తుతం గ్రామోద్యోగుల సమస్యలపై ప్రభుత్వము నియమించిన శ్రీ ఉన్నితన్ కమిటిలో యీ సంఘం అనుమతి లేనిదే ఏ గ్రామోద్యోగి పాల్గొనరాదని తీర్మానించారు.

ఇతర తీర్మానాలు

ఆంధ్రప్రదేశ్ గ్రామోద్యోగుల ఫెడరేషన్ అనుపేరుతో గుంటూరులో యేర్పడిన సంస మూడు ప్రాంతీయ సంఘ మహాజన సభలయొక్క అమోదము పొందకుండా యేర్పడినదగుటవల్ల, దానిని గుర్తించుటకు నిరాకరిస్తూ, దానితో గ్రామోద్యోగులు సంబంధము పెట్టుకోరాదు.

[illegible] గ్రామములోని గ్రామోద్యోగులకు రైతువారీ పద్ధెల్పు ప్రకారం జీతములు మంజూరు చేయవలసివదిగ ప్రభుత్వమును కోరారు.

దస్తావేజుల లేఖరులకు లైసెన్సు పొందవలసిన అవసరం గ్రామోద్యోగులకు లేకుండా చేయాలనీ కోరెన్సు పునరుద్ఘాటించారు.

గ్రామోద్యోగుల వారసత్వపు హక్కుల రక్షణ నిమిత్తము భారత రాజ్యాంగంలో తీసుకురావలసిన సవరణల విషయమై ప్రధాని శ్రీ నెహ్రూను కోరుచు, కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా గ్రామోద్యోగుల సంఘమువారు తయారుచేసిన మెమోరాండమును రాష్ట్ర ముఖ్యమంత్రికి రెవెన్యూ మంత్రికి విలేజ్ ఆఫీసర్సు కమిటిఅధ్యక్షులకుకూడ సమర్పించుటకు తీర్మానించారు.

ప్రస్తుత పరిస్థితులలో గ్రామోద్యోగుల యొక్కయు, ప్రభుత్వము యొక్కయు, ప్రజల యొక్కయు శ్రేయస్సుదృష్ట్యా గ్రామోద్యోగులకు అనుకూలంగా వస్తూవున్న వంశపారంపర్య హక్కులు విధిగా యథాతథంగా పండవలెనని ఈ సభవారు అభిప్రాయపడుతూ గ్రామోద్యోగుల వంశపారంపర్య హక్కుల పరిరక్షణకు గాను అవసరమగు సవరణలు భారత రాజ్యాంగములో తీసుకురావలసిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములను కోరుచున్నారు.

పంచాంగం

సోమవారం

24 జులై, 1961

శ్రీ పవ సంవత్సర ఆషాఢ శుద్ధ ఏకాదశి పగలు 1-57 వరకు. అనూరాధ ఉదయం 8-29 వరకు, వర్జ్యం పగలు 1.44 మొదలు 3.44 వరకు. ద్వాదశి తిథి.

(ముహూర్తం వండుగు)

వ్యాపారస్తులకు :- వెండి బంగారాలు తేజి, పత్తినూలు పెరుగుదల, నూనె దినుసులు తేజి, పసుపు, మిర్చి, తేజి, బెల్లం చింతపండు నిలకడ, ధాన్యాలు అపరాలు ధరలు పెరుగును.

రైతులకు :- పశువృద్ధికి, ధాన్యాలు కొనుట, అమ్ముటకు మంచిది.

మంచిచెడలు :- దేవతా కార్యాలకు, వ్యాపార ఆలోచనలకు, పెద్దల దర్శనము చేయుటకు, మిటింగులకు సంఘ కార్యాలకు, మంచిది. ప్రయాణాలకు. అరిక లావాదేవీలకు చెడుపు.

అదృష్ట సంఖ్యలు :- 5.0.7.

ఆకాశవాణి

మంగళవారం 25-7-1961

హైదరాబాదు-ఎ

405 4 మీ (740 కిలోసై).

ప్రసారం 1

ఉ: 6-30 సుప్రభాత్ 6.35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 6.55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 విజయవాడవలె 7-45 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే) 8-00ఆంగ్లమునవార్తలు 8.15 హిందీలో వార్తలు 8-30 ఎస్. వి. పాటస్కర్: వయొలిన్ 8.45 ప్రసార సమాప్తి.

ప్రసారం 2

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నతపాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1.00 సుగమ్ సంగీత్ 1.15 డి. శంకరబాయ్. ఖయాల్ దేశ్ 1.30 వాద్యగోష్ఠి 1-50 తెలుగులో వార్తలు 2.00 హైదరాబాద్ బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి వలె 2-30 వాతావరణ మాచన, ప్రసార సమాప్తి.

ప్రసారం 3

సా: 6.00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సాహిత్యనందిని 6-30 నగరవాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 మరాఠీ శ్రోతలకు సుగమ్ సంగీత్ 7-30 తెలంగాణా భాష 7-40 విరామ సంగీతం 7-45 రేడియో వార్తా బాహిని 7.55 విరామ సంగీతం 8-00 ప్రవంగము (ఉర్దూ) 8-10 విరామ సంగీతం 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-25 విరామ సంగీతం 8-30 ఎస్. వి. పాటస్కర్: వయొలిన్ 8-45 డి శంకరబాయ్ 9-00ఆంగ్లమునవార్తలు 9-15ఉర్దూలోవార్తలు9-30ఎస్ వి. పాటస్కర్ : వయొలిన్ 9-45 సుగమ్ సంగీత్ 10-00 డి శంకరబాయ్. 10-15 ఎస్. వి. పాటస్కర్ : వయొలిన్ 10.30 వాతావరణ మాచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49-02 మీ (6120 కిలోసై)

ప్రసారము 1

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

42-02 మ

మురికివాడల వాసుల ఆర్థిక సాంఘిక స్థితిగతుల పరిశీలన

—:(o):—

రాష్ట్రమంత్రి శ్రీ నర్సింగరావు సూచన: మేయర్ మూడవ మకాంకు ప్రారంభోత్సవం

హైదరాబాదు, జులై 28

మురికివాడల నిర్మూలనానికి ఒక నిర్మాణాత్మక సంపూర్ణ పథకాన్ని తయారుచేసే నిమిత్తం నగరంలోని మురికి వాడలలో నివసించేవారి ఆర్థిక, సాంఘిక పరిస్థితులను గురించి పరిశీలన జరుపాలని పురపాలక సంఘాల పరిపాలనా శాఖా మంత్రి శ్రీ ఎమ్. నర్సింగరావు మూడవ మేయర్ మకాంకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

బేగం బజారులోని కొల్వాడి ప్రాంతంలో ఈ మూడవ మకాంను ఏర్పాటు చేశారు. ఇటువంటి మకాంలను ఏర్పాటు చేసినందుకు మేయర్ శ్రీ వేద్‌ప్రకాశ్ దుపాశ్‌ను, శ్రీ నర్సింగరావు అభినందిస్తూ ఇంకా ఇలా అన్నారు; గ్రామీణ ప్రాంతాల ప్రజల నగరాలకు వలస రావడంతో మురికి వాడలు ఏర్పడుతాయి. ఇది సాంఘిక సమస్యే కాదు. ఆర్థిక, మనస్తత్వ శాస్త్రాలకు సంబంధించిన సమస్య కూడా మురికి వాడల నిర్మూలన ఒక బృహత్తర సమస్య. ఒక్క రోజులో పరిష్కారం అవదు. అందుకు శ్రీప్రణాళికా చేయాలి కొత్తగా మురికి వాడలు నెలకొనికూడా చర్యలు తీసుకోవాలి.

భూమి స్వాధీనం చేసుకొనే సమస్యవుంది. అందుకు సంబంధించిన బిల్లు శాసనసభ పరిశీలనలో వుంది. చట్టం రూపందరించిన తర్వాత మురికి వాడలను తీసివేసి కొత్త గృహాలను కట్టడానికి వీలు కల్గుతుంది.

"ఇందుకుగాను మురికివాడలలో నివసించేవారిఆర్థిక, సాంఘిక పరిస్థితుల పరిశీలన జరుపాలి. అందు వలన వారి పరిస్థితి, వారి ఆదాయం వారి అవసరాలను గురించి తెలుసుకోవడం వీలవుతుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయం, ప్రభుత్వం కూడా ఈ పర్యేలో తోడ్పడగలవని ఆశిస్తున్నారు."

అంతకు ముందు మేయర్ శ్రీ వేద్ ప్రకాశ్ దుపాశ్ మంత్రికి స్వాగతం పలుకుతూ దేశంలో హైదరాబాద్ అయిదవ పెద్ద నగరమైనా అనేక మురికివాడలున్నాయన్నారు. వీటిని వెంటనే ఎంతత్వరితమైనా వరే నిర్మూలించాలి అన్నారు. మేయర్ మకాం కార్యక్రమాన్ని ఇకముందు కన్నా మేయరు కూడా కొనసాగిస్తారని తానాశిస్తున్నట్లు నన్నారు. మురికివాడలలో నివసించే వారి గుడిసెలలోకి వెళ్లి మంత్రి శ్రీ నర్సింగరావు పరిస్థితులను వ్యక్తిగతంగా తెలుసుకొన్నారు.

ఆ ప్రాంతంలో నిర్మించనున్న మురుగు నీటి కాల్వకు కంకు స్థాపన చేశారు.

పోలీసు ఉద్యోగి నల్లకళ్లజోడు వాడవచ్చునా?

కొల్లాలంపూర్, జులై 28

పోలీసులు నల్లకళ్లజోళ్లు వాడరాదనే నిబంధనేదీ లేనప్పటికీ అలా చేయటం క్రమశిక్షణకు విరుద్ధమనీ ఒక పోలీసు అధికారి అన్నారు. "నల్లకళ్లజోడు పోలీసు యూనిఫారంలో భాగం కాదు అయితే డాక్టరు సలహా ఇస్తే నల్లకళ్లజోడు వాడవచ్చు" అన్నారాయన.

బ్రిటిష్ కామన్స్ సభలో అదేశం అంతరంగిక వ్యవహారాల మంత్రి ఆర్. ఎ. బట్లర్ ఇచ్చిన ఒక సమాధానం పై వ్యాఖ్యానిస్తూ ఈ అధికారి అలా అన్నారు. "ఎండ ఉన్నా లేకున్నా లండన్‌లో ఏపోలీసును నల్లకళ్లజోడు ఉపయోగించనివ్వటం జరగదు" అని బట్లర్ అన్నారు.

ఢిల్లీలో అంతర్జాతీయ ఉపాధ్యాయ మహాసభలు

—:(o):—

ఆంధ్రప్రదేశ్ నుండి 10 మంది ప్రతినిధులు

హైదరాబాద్, జులై 28

ఆగస్టు 1 నుండి వారంపాటు ఢిల్లీలో జరిగే ప్రపంచస్థాయి ఉపాధ్యాయ వృత్తి సంస్థల మహాసభలకు రాష్ట్రం తరపున 10 మంది ప్రతినిధులను పంపాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలా పాధ్యాయుల సంఘం నేడు నిర్ణయించింది. ఢిల్లీ మహాసభలకు భారత ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేస్తారని అమెరికా, కెనడా. బ్రిటన్, లాటిన్ అమెరికా, ఆసియా ఆఫ్రికా దేశాలు, జపాన్ మొదలైన 62 దేశాల ప్రతినిధులు హాజరు కాగలరని తెలుస్తోంది. అఖిలభారత విద్యా సంస్థల సమాఖ్య ఆధ్వర్యాన ఈ సమావేశం జరగనున్నట్లు తెలియవచ్చింది.

విద్యా విధానంలో నూతనమైన మార్పులు ఎలా తీసుకు రావాలి అనే అంశంపైనా ఉపాధ్యాయ వృత్తి నెదుర్కొంటున్న వివిధ సమస్యలపైనా కూలంకషంగానూ ఈ మహాసభ చర్చలు సాగిస్తుంది.

నేపాల్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

అధికార ప్రకటనలో వివరణ

ఖాట్మండూ, జులై 28

దేశ ప్రాంతీయ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని కాపాడటమే ప్రధాన లక్ష్యమని నేపాల్ ప్రభుత్వం నేడు ప్రకటించినది.

ధరల స్థిరీకరణలేదా కరువు భత్యం హెచ్చింపు

—:(o):—

కేంద్ర ప్రభుత్వానికి ఇ. ఎం. ఇ. సిబ్బంది అభ్యర్థన

హైదరాబాదు, జులై 28

నిత్యావసర వస్తువుల ధర పెట్రోలు సహా అన్నీ ప్రత్యామ్నాయంగా జీవన యనూచికి అనుగుణ్యంగా కరువు భత్యాన్ని పెంచమని కేంద్ర ప్రభుత్వాన్ని ఎలెక్ట్రికల్ మెకానికల్ ఇంజనీరింగ్ సిబ్బంది (ఇ. ఎమ్. ఇ) అభ్యర్థించింది.

నేడిక్కడ జరిగిన ఇ ఎమ్. ఇ సిబ్బంది సంఘ సర్వ సభ్య సమావేశంపై అభ్యర్థన గల తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది,

సమావేశాన్ని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. సంఘం అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ ఎమ్. ఆర్ కృష్ణ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆంధ్ర ప్రదేశ్ లఘుపరిశ్రమలశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కూడా ప్రసంగించారు.

ప్రస్తుత సిబ్బందిలోని 80 శాతం ఉద్యోగుల ఉద్యోగాలనైనా శాశ్వత ఉద్యోగాలుగా పరిగణించమని కేంద్రాన్ని కోరుతున్న మరో తీర్మానాన్ని కూడా సంఘం ఏకగ్రీవంగా ఆమోదించింది.

సికింద్రాబాద్ రజక సంఘ ఎన్నికలు

—:(o):—

శ్రీ మిరియాలం రాజయ్య అధ్యక్షులు

హైదరాబాద్, జులై 28

హైదరాబాద్ రాష్ట్ర సికింద్రాబాద్ విభాగ రజక సంఘ సర్వ సభ్య సమావేశం యిటీవల పాపన్ బజార్‌లో లాలాదేవాలయం వద్ద జరిగింది. శ్రీ పీర్లపల్లిశాయులు అధ్యక్షత వహించారు.

గత 18 న జరిగిన ఈ సమావేశంలో దిగువ పేర్కొన్నవారిని సంఘ కార్య నిర్వాహక వర్గాన్ని ఎన్నుకున్నారు.

సర్వ శ్రీ మిరియాలం రాజయ్య (అధ్యక్షులు). ఆర్. రాములు (ప్రధాన కార్యదర్శి), యస్ లక్ష్మణ్ రావు (సహాయ కార్యదర్శి). జి. బాబు (కోశాధికారి). యం సత్యనారాయణ (వ్యవస్థీకరణ కార్యదర్శి), మరి. 25 గురు సభ్యులు.

వరదల గురించి ప్రజలకు చెప్పడంలో ప్రభుత్వ వైఫల్యం

దర్యాప్తు జరపాలని ప్రజా సోషలిస్టు పార్టీ డిమాండు

బొంబాయి, జులై 28

వరద ప్రమాదం గురించి పూనా పౌరులకు తెలియజేయడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైందో అశాస్త్రాలను గురించి దర్యాప్తు జరపాలని మహారాష్ట్ర ప్రజా సోషలిస్టు పార్టీ స్థాయి సంఘం కోరింది. శ్రీ ఎస్ ఎమ్ జోషి అధ్యక్షతన సంఘ సమావేశం నేడు జరిగింది.

పాట్టెల్ డాం కూలిపోవడానికి గల కారణాలను గురించి పూనాలో జరిగిన విషాద కథకు బాధ్యులైన వారిని గురించి దర్యాప్తు జరపాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

కేరళలో వరదల పరిస్థితి

తిరువేంద్రం, జులై 28

పెరియార్ నది నీటిమట్టం తగ్గుతున్నది. కన్నూర్, కోజికోడ్, పాలఘాట్, తిరుచూరు జిల్లాలలోని నదులు పొంగుతున్నాయి. ఈ జిల్లాలలోని పల్లపు ప్రాంతాలలో వున్న 250 ఇళ్ళనుంచి ప్రజలను సురక్షిత ప్రదేశాలకు చేరవేశారు. అనేక ఇళ్ళు పూర్తిగా ధ్వంసమై పోవడమో, బాగా దెబ్బ తినడమో జరిగింది. పెరినంగలం గ్రామంలో జ్వరాలు గ్రహణి లతో ప్రజలు బాధపడుతున్నటు వార్తలు అందుతున్నాయి. పొదన్న గ్రామంలో మళాచి వలన అయిదుగురు మరణించినట్లు తెలుస్తున్నది.

కన్నూర్ జిల్లాలలో పలు రహదార్లపైన రాకపోకలు స్తంభించి పోయాయి. పల్లపు ప్రాంతాలన్నీ నీటిలో మునిగి పోయాయి.

"ఆదర్శక్లబ్బు వార్షిక సమావేశం"

దుబ్బాక, జులై 28

"ఆదర్శక్లబ్బు" వార్షిక సమావేశం శ్రీ బి. రాజేశం అధ్యక్షతన మొన్న జరిగింది.

సమావేశాన్ని శ్రీ సి హెచ్. విఠల్ ప్రారంభించారు.

శ్రీ సి. ఎస్. విఠల్‌ను అధ్యక్షుడుగాను శ్రీ బి. బాల్ రాజును ఉపాధ్యక్షుడుగాను, శ్రీ యస్ బాస్కర్‌ను కార్యదర్శిగాను శ్రీ యస్ పిడ్డయ్యను సహాయ కార్యదర్శిగాను శ్రీ బి నాగభూషణంను కోశాధికారిగా ఎన్నుకొన్నారు.

వరద బాధితులకు సాయం

—:(o):—

మధ్యప్రదేశ్ ప్రభుత్వం బియ్యం, గోధుమల సరఫరా

భోపాల్, జులై 28

కేరళ, మైసూర్ రాష్ట్రాల్లో వరద బాధితుల సహాయార్థం చెరి ఒక వ్యాగన్ బియ్యం, పూనాకు ఒక వ్యాగన్ గోధుమలు విరాళంగా పంపాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించిందని నేడు అధికారికంగా తెలియవచ్చింది.

ఉద్యోగాలు

శ్రీ ఎ. యల్. నరసింహారావును శెలవు అనంతరం రాజమండ్రిలో జిలా అదనపు సెషన్స్ న్యాయమూర్తిగా నియమించారు.

అనంతపూరు కలెక్టరు, జిల్లా మేజిస్ట్రేటు శ్రీ కె. వి. రాఘవరావు సెప్టెంబరు, 25 నుంచీ పదవీ విరమణ చేస్తున్నారు. వీరి స్థానే తూర్పుగోదావరి జిల్లా జాయంటుకలెక్టరు శ్రీ టి బాలకృష్ణన్‌ను నియమించారు.

శ్రీ టి బాలకృష్ణన్‌సానే డిప్యూటీ కలెక్టరు శ్రీ అవదుల్లా నయూడీను తాత్కాలికంగా నియమించారు.

ఆగస్టు, 15 తో రిటైరు అవుతున్న పశ్చిమగోదావరి జిల్లా జాయింటు కలెక్టరు శ్రీ ఇ. జగన్నాథాచారి స్థానే డిప్యూటీకలెక్టరు శ్రీ కె. రంగారావును నియమించారు.

శ్రీ బి. డి. ఆర్ విఠల్ జులై 30 వరకూ తన ఎర్నర్‌లీవ్ పొడిగించారు.

రెవెన్యూ శాఖ

గూడూరు గనుల ప్రత్యేకడిప్యూటీ కలెక్టరు శ్రీ కె. రామకృష్ణారెడ్డిని అనంతపూరు కలెక్టరు వర్సనల్ అసిస్టెంటుగా నియమించారు.

శ్రీ కె. రామకృష్ణారెడ్డి సానే శ్రీ కాకుళం డివిజనల్ అధికారు శ్రీ డి. రామదాస్‌ను గూడూరు గనుల ప్రత్యేక డిప్యూటీ కలెక్టరుగా నియమించారు.

విశాఖపట్నం జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ బాలకృష్ణమూర్తి స్థానే విశాఖపట్నం రైల్వేలైనుల ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీవై అప్పారావును నియమించారు

శ్రీ బాలకృష్ణమూర్తిని కృష్ణాజిల్లా పరిషత్తు కార్యాదర్శి శ్రీ బి. రామలింగస్వామి స్థానే నియమించారు.

ఖమ్మం జిల్లా పరిషత్తు కార్యదర్శిగా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టరు శ్రీ యం. వి. సుబ్బారావును పశ్చిమగోదావరి జిల్లాపరిషత్తు కార్యదర్శిగా శ్రీ అదిల్‌బేగ్ స్థానే నియమించారు.

శ్రీ కె. కొండారెడ్డిని మహబూబ్ నగర్ జిలా పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. రాజగోపాలరావు స్థానే నియమించారు.

అదిల్‌బేగ్‌ను శ్రీ కాకుళం జిల్లా కార్యదర్శి శ్రీ కె. రెడ్డి స్థానే నియమించారు.

కృష్ణాజిల్లా పరిషత్తు కార్యదర్శిగా నియమిస్తూ రాజేంద్ర నగర్‌లో ఓరియంటేషన్ శిక్షణ సంస్థకు ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్యకు జారీ చేసిన ఉత్తర్వును రద్దు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వంలోకి రివర్సు చేయబడిన నెల్లూరు మైకా గనుల పారిశ్రామిక సంక్షేమనిధి సలహా సంఘ కార్యదర్శిగా పని చేస్తున్న శ్రీ యన్. నారాయణస్వామి స్థానే డిప్యూటీ కలెక్టర్ శ్రీమహమ్మద్ బాయాత్‌ను మే, 11 నుంచి నియమించాలనీ కేంద్ర పారిశ్రామిక మంత్రివర్గానికి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.

సహకారశాఖ

కొలంబో ప్రణాళికక్రింద కో-ఆపరేటివ్ ట్రెయింగ్‌లో ఆస్ట్రేలియాలో శిక్షణపొందుతున్న శ్రీ డి. జయరామ నాయుడును ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రారు కార్యాలయంలో ట్రైనీ ట్రైవలస్ ఆఫీసరుగా తిరిగి నియమించారు.

పెలవు అనంతరం డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ మహమ్మద్ ఇమామ్ షరీఫ్‌ను శ్రీ రాజేశ్వర పట్నాయక్ స్థానే లక్సెట్టిపేట డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమించారు.

శ్రీ రాజేశ్వర పట్నాయక్‌ను వరంగల్ (పశ్చిమ) డిప్యూటీ రిజిస్ట్రారుగా శ్రీ టి. వి. రామస్వామిస్థానే నియమించారు.

శ్రీ టి. వి. రామస్వామిని మెదక్ డిప్యూటీ రిజిస్ట్రారుగా శ్రీ వి. వి. రామారావు స్థానే నియమించారు.

శ్రీ వి. వి. రామారావును డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమించారు. ఇంతవరకూ ఈ పదవిని కూడా కర్నూలు డిప్యూటీ రిజిస్ట్రారు అదనంగా నిర్వహిస్తున్నారు.

పూనా సహకార శిక్షణ సంస్థలో శిక్షణ అయిన అనంతరం శ్రీ సి. సుబ్బారాయుడును మచిలీపట్నం డిప్యూటీ రిజిస్ట్రారుగా శ్రీ పి. సుబ్బన్న స్థానే నియమించారు.

శ్రీ పి. సుబ్బన్నను కడప (ఉత్తరం) కు డిప్యూటీ రిజిస్ట్రారుగా శ్రీ హెచ్. వి. రామదేవశర్మ స్థానే నియమించారు.

రుణాలచెల్లింపులో ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం

—:(o):—

ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ చేరిక సమస్యపై రిజర్వ్ బ్యాంకు గవర్నర్ ప్రకటన

అహమదాబాద్, జులై 23

బ్రిటన్ యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో చేరిన పక్షంలో భారత దేశం ఎగుమతి కార్యక్రమం దెబ్బతిని రుణాలు తిరిగి చెల్లించడంలో ఇబ్బందు లేర్పడగలవని రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ నేడిక్కడ అన్నారు.

రోటరీ క్లబ్‌లో అహమదాబాద్ మానేజిమెంటు అసోసియేషన్ సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీ అయ్యంగార్ భారత దేశం ఈ పరిస్థితిని జాగ్రత్తగా కనిపెట్టి ఉండవలసి ఉంటుందని అన్నారు.

యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో చేరకుండా ఉండటం బ్రిటన్‌కు సాధ్యపడక పోవచ్చునని అయితే కామన్వెల్త్ దేశాలకు బ్రిటన్ ఏమి రక్షణలు కల్పిస్తుందో చూడవలసి ఉన్నదని ఆయన అన్నారు. అయితే ఈ సందర్భంలో రక్షణల కోసం బ్రిటన్ బేరమాడగల అవకాశాలు ఇప్పుడు తక్కువైనాయనే విషయం గమనించవలసి ఉంటుందని అన్నారు.

సోషలిస్టు పార్టీల లీనీకరణ

లోహియా పక్షమే అంగీకరించటంలేదట

జబల్పూర్, జులై 2

సోషలిస్టుపార్టీల లీనీకరణకు ప్రజాసోషలిస్టుపార్టీ సిద్ధమేకాని సోషలిస్టు (లోహియా) పార్టీయే అందుకు సిద్ధంగా లేదని పి. ఎస్ పి. అధ్యక్షుడు శ్రీ అశోకమెహతా నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో అన్నారు.

రష్యాకు టర్కీ తీవ్ర ఆక్షేపణ

టెహరాన్ జులై 28

దేశాంతరంగిక వ్యవహారాలకు సంబంధించిన అంశాలపైన వ్యతిరేకంగా వార్తలను మాస్కో రేడియో ప్రసారం చేస్తున్నందుకు టర్కీ నేడు సోవియట్ రష్యాకు తీవ్ర ఆక్షేపణను తెలియజేసింది.

పూనాలో ప్రాంతాలలో శ్రీ ప్రకాశ్ పర్యటన

పూనా, జులై 28

ఈరోజు మధ్యాహ్నమే రైలులో ఇక్కడికి వచ్చిన మహారాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ వరద దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించారు.

రాష్ట్రపతి ఆరోగ్యానికి ప్రార్థనలు

ప్రజలకు వినోబాభావేవిజ్ఞప్తి

మదురా, జులై 28

గత బుధవారంనుండి అస్వస్థులుగానున్న రాష్ట్రపతి శ్రీ రాజేంద్ర ప్రసాద్ స్వస్థతకై దేశ ప్రజలంతా దైవాన్ని ప్రార్థించాలని ఆచార్య వినోబా భావే నేడు విజ్ఞప్తిచేశారు.

సేవా సంఘాల కార్యకర్తలకు శిక్షణ

కొట్టాయంలో కేంద్రం స్థాపనకు భారత సేవక సమాజ్ యోచన

తిరువేంద్రం, జులై 28

దక్షిణ భారతదేశంలోని భారత సేవక్ సమాజ్ తదితర సంఘ సేవా సంస్థల కార్యకర్తలకు శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని కొట్టాయంలో స్థాపించాలని భారత సేవక్ సమాజ్ ఆలోచిస్తున్నది, ఈ కేంద్రంలో 400 మంది కార్యకర్తలకు 1 నుంచి 3 నెలల కాల పరిమితి లోపల శిక్షణ ఇస్తారు శిక్షణ కేంద్రాన్ని స్థాపించే నిమిత్తం 5 ఎకరాలభూమిని భారత సేవక్ సమాజ్‌కు విరాళంగా ఇచ్చారు.

డస్సెల్ డార్ఫ్‌కు శ్రీ బి. సి. రాయ్ పయనం

పారిస్, జులై 28

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి బి. సి. రాయ్ పారిస్‌లో తమ మూడు రోజుల పర్యటన ముగించుకొని నేడు డస్సెల్ డార్ఫ్‌కు బయలేరి వెళ్లారు.

పరిశ్రమలూ యూరపు ఖండంలో ఎలావున్నవో పరిశీలించటానికై పర్యటిస్తున్న శ్రీ రాయ్ బడుగు దేశాల కోసం నిర్వహిస్తున్న ఫ్రెంచి సాంకేతిక శిక్షణ కార్యక్రమాల ప్రతినిధులనూ, బొగుగని వలహా సంఘ సభ్యులనూ, క్రెప్స్ రసాయనాల కంపెనీ వారిని నిన్ననే కలసి ముచ్చటించారట.

విద్యార్థుల ప్రవర్తనపై గవర్నర్ నిశితవిమర్శ

హైదరాబాదు, జులై 28

ఫీజు హెచ్చింపు వ్యతిరేక ఉద్యమాల్లో ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడంవంటి విధ్వంసక చర్యలకు పాలుపడిన విద్యార్థుల ప్రవర్తనను ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేడు నిశితంగా విమర్శించారు.

సన్మిత్ర నాట్య కళాసమితి 15 వ వార్షికోత్సవానికి అధ్యక్షత వహించిన శ్రీ సచార్, విద్యార్థులు ఆత్మహత్య సదృశమైన విధానాన్ని అవలంబిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడమంటే స్వంత ఇళ్ళకు నిప్పంటించుకోవడం గానే ఈ యువతరం వారు గుర్తించుకోవాలన్నారు

సతీమణితో సహా సరోజినీదేవి హాల్‌కు వస్తున్న సందర్భంలో శ్రీ సచార్ ఆ బస్సర్వీసు రోడులో ధ్వంసమైపోయిన విద్యుత్ స్థంభాలను ముక్కాముక్కలై పోయిన ఏలక్ట్రిక్ బల్బులను చూశారు.

ఆ దృశ్యాలు చూచి తాను బాగా విచారించానని శ్రీ సచార్ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ అన్నారు. మరమత్తులు చేయవలసిన రావడం వలన నగరపాలక సంస్థానికి అదనపు ఖర్చు తగిలిందని తాను విచారించడం లేదని భవిష్యత్‌లో నేతృత్వం వహించ వలసిన నేటి యువతరం ప్రవర్తనను చూచే తాను విచారిస్తున్నానని ఆంధ్ర గవర్నర్ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు. నాయకత్వాన కలిగిన మంచి పౌరులుగా ఎలామెలగాలి అని బోధించే అంశాలతో గలిగిన నాటకాలూ తదితర లలిత కళలద్వారా యువతరం వారిని సంస్కరించాలి. ఈ లక్ష్య సాధనకు పనిచేయని ఏ సంస్థ మనుగడ అయినా అవసరమే అని నేను అంటాను. అస్పృశ్యతను పాటించడం, పరస్పరం ద్వేషించుకొనడం వలన కలిగే అనర్థాలను తెలుపుతూ ప్రేమపూరిత విశాల భావాలను పెంపొందించడం ద్వారా ప్రజలను శిలనిర్మాణానికి దోహదం చేయాలి. ప్రజాసమూహాలను కళలను వివరీతంగా ప్రభావితం చేయగల దుస్సాహసాలసాధనకు కూడా కళను ఉపయోగించుకొనవచ్చు 1944 నుంచి ఇంతవరకు సన్మిత్ర కళాసమితి ఎన్నో మంచి పనులను చేసింది. అందుకు సమితిని ప్రశంసిస్తున్నాను."

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ పి. వి. బారి గవర్నర్ శ్రీ సచార్ దంపతులు, ఆయన సతీమణి శ్రీమతి లలితా సచార్‌కూ స్వాగతం పలికారు.

రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్, ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బెజవాడ రామకృష్ణరావు, కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యలు పంపిన సందేశాలను సమితి కార్యదర్శి శ్రీ ఎన్. ఎస్. నాయుడు చదివి వినిపించారు:

"అండర్ సెక్రటరీ అనే హిందీ నాటకాన్ని సమితి ప్రదర్శించింది.

తెల్ల వెంట్రుకల అడ్డును తొలగించుకొని విజయ మార్గంపై మళ్లడానికి

- వస్మోల్ ఉపయోగించండి

తెల్ల వెంట్రుకలను "వస్మోల్" సహజసిద్ధంగా నలుపుచేసి మిమ్ము యౌవ్వన వంతులుగాను, సౌందర్యవంతులుగాను చేసి విజయాన్ని సాధించగల మార్గంలో మిమ్ము పెడుతుంది.

ఒకే ఒక ఆరోగ్యసూత్రంపై తయారుచేయబడిన "వస్మోల్" వెంట్రుకలను నమ్మకముగా నలుపు చేస్తుంది, పెంచుతుంది, తీర్చిదిద్దుతుంది.

పాలపలె ఉండే నూనె మరియు పొమేడ్‌ల రూపంలో పిల్బర్ ఫ్యూఫ్‌సీసాలలో అందరుకెమిస్టుల వద్ద, స్టోర్సులలోను లభించును.

హైజనిక్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్, పి.ఓ. బాక్స్ 1192, బొంబాయి-1

ఢిల్లీలో దొంగ డాలర్ల ముద్రణాలయం

—:(o):—

బొంబాయి పోలీసుల అన్వేషణ ఫలితంగా యిప్పటికి 7 గురి నిర్బంధం

న్యూఢిల్లీ, జులై 23

ఢిల్లీలో అమెరికా డాలర్ల దొంగ ముద్రణాలయాన్ని బొంబాయి సి. ఐ. డి. పోలీసు బృందం తనిఖీ పెట్టి, నలుగురిని నిర్బంధించారు.

వారు గత రోజులుగా నగరంలో గాలించిన సి. ఐ. డి. పోలీసులు ఒక విదేశస్తుడు, మరో భారతనారి కోసం అన్వేషిస్తున్నారు. దొంగ డాలర్ల మార్పిడిలో వీరు ఉపయోగ పడుతున్నారట.

అరెస్టయిన నలుగురు వ్యక్తులు నేరమును అంగీకరిస్తూ పాసిక మేజిస్ట్రేటు యెదుట క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 164 కెక్షన్ క్రింద 'ఒప్పందం' స్వీకరణ చేశారని గూడా తెలిసింది. ఈ దొంగ డాలర్ల మార్పిడి, పెద్ద పెద్ద హోటల్సులో నడుస్తున్నదని పోలీసు అధికారులు చెప్పారు.

బొంబాయిలో గత మంగళవారం నాడు ముగ్గురిపద్ద రు. 35 వేలు విలువగల డాలర్లను పోలీసులు స్వాధీన పరచుకొన్నారు. వారు నిర్బంధితులై ఆ ముగ్గురు యిచ్చిన సమాచారం ఆధారంగా ఢిల్లీలో యీ అన్వేషణ జరిపి నలుగురిని నిర్బంధించారు.

ఢిల్లీలో అరెస్టయిన వారిలో ఒక స్కాంటింగ్ ప్రెస్ యజమాని, ఒక బ్లాక్‌మేకర్, చిత్రకారుడు వున్నారు. బ్లాకులు తయారు చేసే కెమేరా, స్కాంటింగ్ పేరా, ఇంకా యితర పరికరాలను పోలీసులు స్వాధీన పరచుకున్నారు. అరెస్టయిన వారందరిని బొంబాయి జైళ్ళకు మారుస్తూ అదిషనల్ జిల్లా మేజిస్ట్రేటు ఉత్తర్వు జేశారు.

దక్షిణకొరియా ప్రభుత్వంలో మార్పులు

సియోల్ దక్షిణకొరియా, జులై 23

దక్షిణకొరియా విదేశాంగమంత్రి వాంగ్ జల్కింను ఆ పదవినుంచి తొలగించి మంత్రిమండలిని విస్తరించి పునర్నిర్మాణం చేశారు. లిఫ్టినెంట్ జనరల్ యోంగ్‌సాంగ్‌ను ఆర్థిక మంత్రిగా నియమించారు. ఇతను ప్రధాన కాబినెట్ మంత్రిపదవిని, విదేశాంగ మంత్రిపదవిని నిర్వహిస్తారు.

అరికమంత్రి యుబిక్కింను ఆ పదవినుంచి తొలగించి, నూతనంగా నెలకొల్పిన ప్రభుత్వ ఆర్థిక ప్రణాళికా బోర్డుకు డైరెక్టరుగా నియమించారు.

సెంగ్మన్‌రీ ప్రభుత్వంలో ఉప ఆర్థికమంత్రిగా ఉన్న శ్రీ బుయుంగ్ క్యుచున్‌ను ఆర్థికమంత్రిగా నియమించారు.

ఆసుపత్రిలో విమానాశ్రయం

రు 670 లక్షలతో నిర్మాణ

న్యూఢిల్లీ, జులై 23

పశ్చిమ జర్మనీ హాంబర్ నగరంలో రు. 670 లక్షలతో నిర్మించబడనున్న వైద్యాలయంలో హెలికాప్టర్ విమానాలు దిగడానికి సౌకర్యాలు ఏర్పరుస్తున్నారు.

20 అంతస్తులతో తయారయే ఈ వైద్యాలయంలో చిత్రమైన వైరస్ విధానం అమరుస్తున్నారు. దీని సాయంతో డాక్టరు ఏ భాగంలో ఉన్నా కేంద్రగాళితో సంప్రదించవచ్చు

దంటగుంట పాఠశాలకు భవనం

(ఆంధ్రభూమి విలేఖరి)

హన్మకొండ జంక్షన్ జులై 20

వారపల్లి పంచాయతీ సమితిలోని దంటగుంట్ల గ్రామంలో సమితి ప్రాథమిక పాఠశాల భవనమును, సమితి అధ్యక్షులు, అట్లూరి వెంకట శేషారావు బ్రహ్మాం ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ పాఠశాల భవన నిర్మాణమునకు శ్రీ గుళ్ళపల్లి వెంకటమల్లయ్యగారు, విరాళంగా రు 1700/-లుగా ఇచ్చారు. శ్రీ కోట్ల లక్ష్మయ్యగారు మీర్జాపూర్ రాజాగారు, పాఠశాల భవనమునకు 8 సెంట భూమి, బహుకరించారు సానిక పంచాయితీ తరపున శ్రీ రాజయ్యగారు రు 7600/- లు ఇచ్చారు. శ్రీ గుళ్ళపల్లి వెంకటమల్లయ్యగారు అతిథులకు తేనీటి విందు చేశారు.

కొరణం చూపకుండా సైనికుల తొలగింపు

—•—

విదంధనల మార్పు

న్యూఢిల్లీ, జులై 23

సైనికాధికారులను ఏకారణమూ చూపించకుండా తొలగించడానికి, రాజీనామా కోరడానికి, ఉద్యోగంనుండి విరమింప జేయడానికి అనుకూలంగా సైనిక ఉద్యోగ నిబంధనలు సవరిస్తూ భారత ప్రభుత్వం ఇండియా గెజిట్టులో ప్రకటించారు.

రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ

న్యూఢిలీ, జులై 23

అఖిలభారత రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ మహాసభ సోమవారం. మంచి ఐదురోజులు యిక్కడ జరుగుతుంది

ఈ పార్టీ ముద్రాను, మహారాష్ట్ర, అస్సాం, బీహార్, యు పి రాష్ట్రాలలో అభ్యర్థులను నిలుపుతుందని తెలుస్తున్నది.

50,000 టన్నుల సైరో నిర్మాణం

పోలిష్ సంస్థతో ఒడంబడిక

న్యూఢిల్లీ, జులై 23

బొంబాయిలోగాని మద్రాసులోగాని 50,000 టన్నుల రేవు సైరోను నిర్మించగలందులకై ఒక ప్రాజెక్టు నివేదికను తయారుచేయడం విషయమై భారత ప్రభుత్వం సైరోను అనిపోలిష్ సంస్థతో ఈవేళ ఇక్కడ ఒడంబడిక కుదుర్చుకుంది ఈఒడంబడిక ఇక్కడనుంది పోలిష్ సంస్థ భారతప్రభుత్వానికి మూడు నెలలలో ప్రాజెక్టు నివేదికను సమర్పిస్తుంది

ఆహారశాఖ డైరెక్టరు జనరలు శ్రీ హెచ్ లాల్ భారత ప్రభుత్వంతరపున, శ్రీ ఎస్ కామొరోవస్కీ సెకోప్ తరపున ఒడంబడికపై సంతకాలు చేశారు. 1961 మేలో భారతప్రభుత్వం పోలండుతో కుదుర్చుకొన్న వరపతి ఒడంబడికలో భాగంగా ఈ సైరో నిర్మాణం జరగవలసియుంది.

దేశంలో హవూర్ (ఉత్తర ప్రదేశ్) వద్ద ఒకటి, కలకత్తాలో ఇటీవల నిర్మించింది ఒకటి, మొత్తం రెండు సైరోలు ఇదివరకే ఉన్నాయి. ఈ రెండు సైరోలు అమెరికా పాంతిక సహకార సంస్థ సహాయంతో నిర్మించినవే.

సైరోలు అంటే ఆహార ధాన్యాలను పెదఎత్తున దీర్ఘకాలంపాటు భద్రపరచే పద్ధతులలో నిలువచేసి అధునిక నిర్మాణాలు.

లక్నో, జులై 23

గత రెండు నెలలోను బదరీయాత్రికుల బస్సులు ఐదు బోల్తా పడిపోయాయి మొత్తం మృతులు 101 మంది.

తంజావూరు జిల్లాకు మళ్ళీ వరదప్రమాదం

—:(o):—

ప్రభుత్వ హెచ్చరిక

తంజావూరు, జులై 23

కావేరీ పరీవాహక క్షేత్రాలలో కుంభవృష్టి ఫలితంగా మెట్టూరు రిజర్వాయరుపైనుండి నీరు పరవహించి మిగిలిన ఉపనదుల నీటి మట్టాన్ని పెంచుతున్నది.

[illegible] తంజావూరు జిల్లాలో ఇక్కడ ప్రజలు అప్రమత్తులై ఉండాలనీ, ఏ క్షణంలో అయినా వరదముంపునకు లోనవచ్చునని అధికార ప్రకటన వెలువడింది. బుదలూరు- తిరుకట్టుపలిరోడు జలమయమై నందున ప్రయాణాలు రద్దుచేశారు.

కార్వార్ జిల్లాలో 1000 గ్రామాలకు వరదదెబ్బ

34 మైళ్ళ రోడ్డు జలమయం

మదరాసు, జులై 23

వరదలతో, భారీ వర్షాలతో కార్వార్ జిల్లాలో వెయ్యి గ్రామాలు దెబ్బతిన్నట్లు ఇప్పటికి తెలిసి నదిక తలువుతున్నది. మదరాసు-బాలికట్ రోడ్డుమీద మల్లాపురం పరిసరాలలో 34 మైళ్ళ దూరం మూడడుగుల లోతు నీటిలో మునిగిపోయింది

కావేరీనది వరద పెరుగుదల

మదరాసు, జులై 23

భవానీపద్ద కావేరీనది నీటిమట్టం మరొక అరడుగు పెరిగింది ఇక్కడ పశ్చిమ పర్వాల దృష్ట్యా దీని మట్టం ఇంకా పెరగవచ్చని అధికారులు ప్రకటిస్తున్నారు

స్వతంత్ర పార్టీ అభ్యర్థుల నియామకం

శ్రీకాకుళం జిల్లాలో

సెలెక్టు కమిటీ పర్యటన

హైదరాబాదు, జులై 23

వచ్చే సాధారణ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను నిర్ణయించడానికి శ్రీ కాకుళం జిల్లా స్వతంత్ర పార్టీ నియమించిన సెలెక్టు కమిటీ బొబ్బిలి నగరం నియోజక వర్గంలోని శీతానగరంలో పర్యటించింది భాలాజిపేట, పనుకూరు నియోజక వర్గాలలోకూడా కమిటీగా పర్యటించారు. పై ప్రాంతాలన్నిటిలోనూ బహిరంగ సభలు జరిగాయి. ఈ సెలెక్టు కమిటీతో శ్రీ లచ్చన్న, శ్రీ పుండరీకాక్షుడు, శ్రీ ఎ. మోహనరావు, శ్రీ పి. హెచ్ పరశురామనాయుడులు పాల్గొనుచున్నారు.

Printed by K. R. Pattabhiram B.A. at the "Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad and published by K. R. Nandagopal, L.M.E.E. for the Proprietors "Andhra Bhoomi" Editor: P Nageshwara Rao.

ఇండియన్ పండితులకు అమెరికన్ పుస్తకాలు

న్యూయార్కు, జులై 23

ఇండియన్ నాయకులకు, పండితులకు, పుస్తకాలు బహుమానమివ్వడానికిగాను ఒక సమూనా ప్రాజెక్టు నిమిత్తం పోర్డుఫౌండేషన్ వారు 15000 డాలరు ఇస్తున్నారు.

అమెరికన్ పండిత మండలికి (అమెరికన్ కౌన్సిల్ ఆఫ్ లర్నెడ్ సొసైటీస్) ఈ అసాధారణమైన గ్రాంటు ఇవ్వబడింది. ఫోర్డు ఫౌండేషన్ వారు దానితో పాటే విద్యా, శాస్త్ర పరిశోధనల నిమిత్తం అదివారంవారు ఇంకా అనేక గ్రాంటు ప్రకటించారు.

మరొక 25 000 డాలర్ల గ్రాంటు (సుమారు 11875 రూపాయలు) ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్‌కు ఇచ్చారు. ఈ ఇన్‌స్టిట్యూట్ వారు క్రిందటి నెల కలకత్తాలో జరిగిన ఒక సమావేశంలో పాల్గొన్న ఫలితంగా ఈ గ్రాంటు ఇవ్వడం జరిగింది అభివృద్ధి లోపం గల దేశాల ఆర్థిక అభివృద్ధి గురించి చర్చించడానికి జరిగిన సమావేశం అది.

బొంబాయి, జులై 23

మహారాష్ట్ర శాసన సమితి అధ్యక్షుడు నిర్వహించబడే 'కర్షక' అనుత్రైమాస పత్రికకు వ్యవసాయమంత్రి పావంత్ నిన్న ప్రారంభోత్సవం జేశారు.

సోషలిస్టు పక్షాలతో ఎన్నికల పొత్తుకు కాంగ్రెసు ఏర్పాటు

—:(o):—

మధ్యప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు దేశ్ లేఖ్రా ప్రకటన

భోపాల్, జులై 23

గత ఎన్నికలలో హిందూమహాసభ జనసంఘం, రామరాజ్య పరిషత్తు అభ్యర్థుల చేతుల్లో కాంగ్రెసు ఓడిపోయిన నియోజక వర్గాలలో, యీ సారి కుల, మత శక్తులను సమైక్యంగా ఎదుర్కోవడానికు వీలుగా సోషలిస్టు, ప్రజాసోషలిస్టు పక్షాలతో కాంగ్రెస్ ఒక విధమైన ఎన్నికల ఒప్పందం కుదుర్చుకోడానికి సంసిద్ధంగా ఉన్నది.

ఈ విషయాన్ని మధ్య ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యం. పి దేశ్ లేఖ్రా విలేఖ్రుల గోష్ఠిలో ప్రకటించారు.

బహుముఖ పోటీ నివారణకొరకే యిలాంటి ఎన్నికల ఒప్పందానికి ఏర్పాటుకు కాంగ్రెసు పెద్ద పడుతుందన్నారు.

అటే యిలాంటి ఎన్నికలఏర్పాటు ప్రజాసోషలిస్టు, సోషలిస్టుపక్షాలతో మాత్రమే పరిమితమ ఉంటుందన్నారు. ఈ విషయమై యే వెన సూచనలు వచ్చేటట్లయితే, ముఖ్యమంత్రి శ్రీకట్టూతో చర్చలు జరుపుటకు తాముసిద్ధంగా ఉన్నామన్నారు

లోగడ కాంగ్రెసు ఓడిపోయిన 48 సీటలోను 36 సీటాలకు రాష్ట్ర కాంగ్రెసు సంఘం ఏకగ్రీవంగా అభ్యర్థులను మాచేసింది. మిగతా నియోజక వర్గాల విషయంలో గూడా కేంద్ర సంఘానికి పంపే అభ్యర్థుల ప్యానల్ పేర్లు విషయంలో గూడా ఏకగ్రీవంగానే శిఫారసు చేశామన్నారు. తనకు ముఖ్య మంత్రి కట్టూ డాక్టర్ శర్మల మధ్య తీవ్రమైన విభేదాలు లేవని వారన్నారు.

పట్టణ ఉపాధ్యాయుల గోష్ఠి

విజయవాడ, జులై 23

విజయవాడ పట్టణ ప్రాథమికోపాధ్యాయుల సదస్సు కృష్ణా జిల్లా అర్బన్‌రేంజ్ సీనియర్ డిప్యూటీ స్కూల్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యం సత్యనారాయణ అధ్యక్షతను గాంధీ నగరం హిందూహైస్కూలు హాలులో యీ నెల 15 న జరిగింది. ఈ సదస్సుకు పట్టణములోనున్న 81 పాఠశాలలలో పనిచేయు 650 మంది ఉపాధ్యాయులు హాజరయినారు. ఈ సదస్సు పట్టణములోని మూడు సెంటరుక్లాస్‌ఆసోసియేషన్‌లఆధ్వర్యమున నిర్బంధ ఉచిత విద్యాచట్టము అమలు విషయము చర్చించుటకు ఏర్పాటు చేయబడినది.

శ్రీ సత్యనారాయణ నిర్బంధ ప్రాథమిక విద్యా చట్టంలోని క్లాజులన్నీటినీ, దానికి అనుబంధంగావున్న నిబంధనలను వివరించారు.

మలయా ప్రభుత్వంలో అమెరికన్ ఉద్యోగి

బాలిమోర్, జులై 24

మలయా ప్రభుత్వం ఆర్థికశాఖ ఉప కార్యదర్శిగా విలియమ్ ఫిలిప్స్ అనే అమెరికా దేశస్థుని నియామకం జరుగనున్నట్లు తెలుస్తున్నది.

వీరు ఇంతవరకూ ఇక్కడ అడ్వాన్స్‌డ్ ఇంటర్నేషనల్ స్టడీస్ స్కూలులో ఆచార్యత్వాన్ని నిర్వహిస్తున్నారు.

మలయా ప్రధాని అబుల్ రహమాన్ శాఖలోనే వీరు ఉపదేశి నిర్వహిస్తున్నారు.

వీరు అమెరికా ప్రభుత్వంలో ఎన్నో మంచిపదవులలో పనిచేసి అనుభవాన్ని ఆర్జించారు. ముఖ్యంగా రబ్బరు, టిన్ను పరిశ్రమలలో శ్రీ ఫిలిప్స్ నిపుణులు.

"గ్రామోద్యోగుల వారసత్వాన్ని రాష్ట్రప్రభుత్వం నిలబెట్టాలి"

—:(o):—

ఆంధ్ర రాష్ట్ర సంఘం అభ్యర్థన

యలమంచిలి, జులై 23

గ్రామోద్యోగుల వారసత్వ హక్కు నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు గైకొనాలని కోరుతూ ఆంధ్ర రాష్ట్ర గ్రామోద్యోగుల సంఘం తీర్మానాలు చేసింది.

పార్లమెంటుసభ్యులు శ్రీ నిన్నుల సూర్యనారాయణమూర్తి అధ్యక్షతన యిక్కడ గత నెలతేదీ జరిగిన సమావేశంలో యింకా ఈ విధంగా తీర్మానాలు గావించారు.

సెప్టెంబరు 12 వ తేదీలోగా ఉన్నిత్తన కమిటీ సిఫార్సులను ప్రభుత్వము వారు పొందివెంటనే గ్రామోద్యోగుల భవిష్యత్తు విషయమై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవలసినదిగా కోరారు. అటు చేయనియెడల అవసరమైన యావత్తు చర్యలు తీసుకొనుటకు కార్యవర్గము వారికి అనుమతిస్తూ ఏకగ్రీవముగా తీర్మానించారు.

గ్రామోద్యోగులవిధానసంఘము శిఫార్సులను అనుసరించి గ్రామ

(మిగతా 2వ పేజీలో)

పియానో వాద్య కచేరి

మద్రాసు, జులై 22

మద్రాసు సంగీత మండలి వారి ఆధ్వర్యాన జులై 20వ తేది గురువారం సాయంకాలం మద్రాసు మ్యూజియం థియేటరులో పియానో వాద్య కచేరి చేసిన ప్రఖ్యాత అమెరికన్ పియనిస్టు శ్రీ వాలర్ పాజిక్ అద్భుతమైన కౌశలం ప్రదర్శించారు సభానందిలి శ్రోతలతో క్రిక్కిరిసి పోయింది. పియనుకు అయన ఏమంత పెద్దవారు కాకపోయినా అసాధారణ ప్రజా విశేషాలు కలవారని సభానందులు మెచ్చుకొన్నారు. 18వ శతాబ్దపు మొదటిరోజులనాటి గీతాలు మొదలుకొని ఆధునిక గీతాల వరకు అయన కర్ణపేయంగా వినిపించారు.

బెంథోవెన్, మార్బిలో రచించిన గీతాలలో ఒక దానితో అయన పియానో వాద్యాన్ని ప్రారంభించి, తరువాత హాండెల్ గీతాలలో ఒక దానిని వినిపించారు. అనంతరం బీథావన్ మొదలైన మహా విద్వాంసుల గీతాలను వాయించారు.

విరామ కాలానంతరం అయన ఆధునిక గేయకారుల గీతాలను వినిపించారు.

సభానందులు కోరిన మూడు గీతాలను కూడా అయన అతిమధురంగా వాయించారు. అవి, బ్రాహ్మ్స్, అరియాగా, లోపెస్‌లు రచించిన గీతాలు.

కాశ్మీర్ సమస్యపై అమెరికా మధ్యవర్తిత్వం ఉండదు

—:(o):—

రాయబారి గాల్‌బ్రెయిత్ వివరణ

కలకత్తా, జులై 23

కాశ్మీర్ సమస్య ఇండియా, పాకిస్తాన్ దేశాలు తమలో తామే పరిష్కరించుకోవాలని కెన్నెడీ ప్రభుత్వం అభిలషిస్తున్నదని అమెరికారాయబారి గాల్‌బెయిత్ మొన్న యిక్కడ అన్నారు.

ఉభయ దేశాలు మాకు మిత్ర దేశాలే. మా మిత్ర దేశాల మధ్య ఉద్రిక్తత తగ్గాలని మాత్రమే మేము కోరుకుంటాం. బహిరంగా మాట అన్న వ్యక్తుల్లా ఉభయదేశాలలో భయాందోళనలు బయలు దేరుతున్నాయని వారన్నారు.

కాశ్మీర్ సమస్యపై ఇండియా, పాకిస్తాన్‌లకు మధ్య మధ్యవర్తిత్వం చెయ్యాలని అమెరికా కోరుకోవటంలేదని వారు స్పష్టపరిచారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య [illegible] దన్ని పాక్ అధ్యక్షుని [illegible] గురించి అడుగగా, అలాంటి [illegible] సంగ్రామనితి, ఉన్నదని [illegible] కోవడం లేదన్నారు [illegible] చేస్తున్న ఆయుధ సహాయం [illegible] స్తాన్ ఆత్మరక్షణార్థమేగాని, ఇండియాపై ప్రయోగించబడదని 1954 ఒప్పందం భాగాన్ని చదివి వినిపించారు.

బిజెర్తాపై భద్రతామండలి చర్చ వాయిదా

(1వ పేజీ తరువాయి)

యీ తెల్లవారుజామున, భారత కాలమానం ప్రకారం గం॥ 4-57 లకు వాయిదా పడింది. తిరిగి మండలి ఎప్పుడు సమావేశమయ్యేది నిర్ణయించకుండానే యీ సభ వాయిదా పడింది.

ట్యునీషియా నుండి ఫ్రెంచి సైన్యాలు తక్షణం వెళ్ళిపోవాలని ఆదేశించే అరబ్ సంఘటిక - లైబీరియా తీర్మానాన్ని భద్రతామండలి తోసివేసింది. అదేవిధంగా నిర్బంధ ఆశయులకు ఆయుధములు నిర్వహించకుండానే బిజెర్తా సమస్యపై శాంతియుత సంభాషణలు జరగాలని మాపించే ఆంగ్లో-అమెరికన్ తీర్మానాన్నిగూడా భద్రతామండలి తోసివేసింది. పై రెండు తీర్మానాలలో మొదటి తీర్మానానికి అనుకూలంగా ప్రతిపాదిత దేశాలు రెంటితోపాటు రష్యా, పోలాండ్ దేశాలు మాత్రమే అనుకూలంగా ఓటుపడినాయి. ఇతర దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

బ్రిటన్ - అమెరికాల తీర్మానానికి గూడా అనుకూలంగా అయిదు ఓటు మాత్రమే వచ్చాయి (ఏడు ఓటు అనుకూలంగా వస్తేగాని తీర్మానం నెగిచినట్లుకాదు ఈ తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో రష్యా, పోలాండ్, అరబ్ రిపబ్లిక్ లైబీరియాలు పాల్గొనలేదు.

ఇరు పక్షాలు యుద్ధ విరమణ చెయ్యాలని కోరుతూ గావించిన తీర్మానం తప్పితే బిజెర్తా సమస్యపై ఎలాంటి తీర్మానాన్ని భద్రతామండలి ఆమోదించలేక పోవటంవల్ల ఫారిన్ రెలేషన్స్ (అమెరికా) తమ విచారం వ్యక్తంచేశారు ఇతర ఏ క్షణంలో, ఎలాంటి అవసరం వస్తుందో అంటే సభ్యులతనిని పరులు సన్నిహితంగా ఉండాలని వారు సూచించారు. తిరిగి యే క్షణాన్నైనా మండలి సమావేశానికి సిద్ధ దేశాలు సన్నద్ధమై ఉండాలని వారు సూచించారు.

యువజన సంఘ స్థాపన

మల్కాజ్‌గిరి, జులై 23

మల్కాజ్‌గిరి తాలుకా పిరిపిల్ల గ్రామములో ఆదివల యువజన సంఘానికి శ్రీ దత్తాత్రేయ ప్రారంభోత్సవం జేశారు. ప్రారంభోత్సవమునకు యువకులంతా హాజరైనారు. శ్రీయుతులు యం. కిషన్‌రావు (అధ్యక్షులు) సి ఎస్ అనందరావు కార్యదర్శి పి కిషన్ సత్యనారాయణ రావు (సహాయ కార్యదర్శి) ఎ. శేఖరయ్య (కోశాధికారి) గారిని ఎన్నుకొన్నారు. సంఘం స్థాపనకై రు. 125 లు విరాళాలు పోగుచేశారు. ఇందులో గ్రంథాలయానికి రు. 50 లు కేటాయించారు. 100 విలువగల పుస్తకములు వెములవాడ బాబ్ ద్వారా పోగుచేశారు. తేనీటి విందుతో సభ ముగిసింది.

విప్లవాత్మక సంప్రదాయం విదేశ విధానానికి జీవం

మద్రాసు, జులై 23

అమెరికా విదేశ విధానానికి ఆదేశం యొక్క విప్లవాత్మక సాంప్రదాయం జీవంగా ఉంటున్నదని, నిన్న సిక్కడ అమెరికన్ కాన్సుల్ జనరల్ డాక్టర్ డానిస్ డబ్ల్యు. సెమన్స్ అన్నారు. 'మానవులందరూ సమాన హక్కులతో జన్మించినవారు, జీవించడానికి, స్వేచ్ఛగా ఉండడానికి, కొల్యాన్వేషణ చేసుకోడానికి భగవంతుడు మానికిచ్చిన తిరుగులేని హక్కులను వారు అనుభవించాలి' అని అయన అన్నారు. 'ప్రజలు ఈ హక్కులను తమ జన్మహక్కుగా అనుభవించాలి గాని, ఇంకొకరు చెప్పినట్టుగా బలాత్కారం మీదకాదు.'

డాక్టర్ సెమన్స్ ఇంకా ఇలా అన్నారు. 'అమెరికా విదేశ విధాన కర్త అయిన ప్రెసిడెంటు కెన్నెడీ తన దేశ ప్రజలనేగాక, స్వతంత్ర దేశాలలో ఆర్థికాభివృద్ధి చెందిన దేశాల ప్రజలనేగాక, ఆర్థిక సాంఘిక అభివృద్ధికి జరిగిన తమ విప్లవనాయకత్వాన్ని పునః అనుసరించ జరపాలని అడుగుతున్నారు.' మొన్న సాయంకాలం ఎన్నెనేడ్ వై. ఎం. సి. ఏ. కాలూకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ స్పీకింగ్‌లో జరిగిన సమావేశంలో అయన మొదటి గొప్ప ఉపన్యాసకుడు. విషయం ఇది. "అమెరికా విదేశ విధానం: పరిశీలన", అమెరికా గురించి జరుపబడే నాలుగు వర్షలలో ఇది మొదటిది.

కచ్, జులై 23

కచ్ లోక్ సభ నియోజకవర్గం నుండి స్వతంత్రపార్టీ అభ్యర్థిగా రాజకుమార్ హిమ్మత్‌సింగ్ పోటీ చేయనున్నారు.

ప్రకటన

ఎమ్ ఆర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

ఇదివరలో మర్చి రెడియో ఆఫ్ ఇండియా లిమిటెడ్

మనందువలన అందరకు తెలియజేయుడమేమనగా మర్చీ రేడియో ఆఫ్ ఇండియా లిమిటెడ్ అన్న పేరు ఇప్పుడు ఎమ్. ఆర్. ఇండస్ట్రీస్ లిమిటెడ్ అని మార్చబడినది. ఇప్పటి నుంచి మా వ్యాపారము, వ్యవహారములు పైన తెలిపిన కొత్త పేరు మీదనే జరుగును. మాతో చేసే ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా ఈ కొత్త పేరు మీదనే దయచేసి జరపాలి. పైన తెలిపిన విధంగా పేరు మార్చబడినంత మాత్రాన మానియమావళిలో గాని, మేనేజిమెంటుగాని ఏ మార్పులు జరుగలేదు.

ఎమ్ ఆర్, ఇండస్ట్రీస్ లిమిటెడ్
డి. డి. లఖన్‌పాల్
మేనేజింగ్ డైరెక్టర్

అమూల్ పాల అహారములో ఏడు విటమినులు ఉన్నవి

అత్యధిక పదార్థములో గూడియున్న అమూల్ పాల అహారములో ఎ, బి1, బి2, బి6, సి, డి, విటమినులు మరియు కాయనిపైన్ వున్నవి. ఈ విటమినులు ఎదిగే పెంపును పూర్తిగా వృద్ధి కొంచెంచి మీ శిశువుకు వ్యాధుల నిరోధకంగా కాపాడును.

తయారీదారులు
కైరా డిస్ట్రిక్ కో.ఆపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ యూనియన్ లిమిటెడ్
భారతదేశంలో పెద్ద పాడిపరిశ్రమలు AMUL పేర్లతో లిమిటెడ్

మీ బిడ్డకు ప్రత్యేకతవుంది...అలాగే అమూల్ పసిపిల్లల పాల అహారం